జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం



WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.

అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు 9440231967, 7989694528



రంగారెడ్డి | శనివారం 12 జూలై 2025 | సంపుటి : 15 | సంచిక : 287 | వెల: రూ.5 | పేజీలు: 08 | RNI NO.APTEL/2010/36516

విక్రం సంవత్సరం - పింగళ 2081, ఆషాఢము 3 ఇండియన్ సివిల్ క్యాలెండర్ - 1946, ఆషాఢము 17 పూర్ణిమంతా - 2081, ఆషాఢము 16 అమాంత - 2081, ఆషాఢము 3 తిథి శుక్లపక్షం తదియ నక్షత్రం పుష్యమి

Published from GUNTOORU, VIJAYAWADA, VISHAKAPATANAM, TIRUPATHI http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com


# పాదయాత్రలే తారక మంత్రమా




- జగన్మోహన్ రెడ్డి మరోసారి పాదయాత్ర చేయాలని నిర్ణయించుకున్నారు.
- ఇటీవల కార్యకర్తల సమావేశంలో కూడా ఆయన ప్రకటించారు
- ఇప్పుడు వైసీపీ ముఖ్య నేత పేర్ని నాని కూడా ఇదే ప్రకటన చేశారు.
- ప్లీనరీ తర్వాత జిల్లా మీటింగ్స్.. ఆ తర్వాత పాదయాత్ర ఉంటుందన్నారు.
- ఈ పాదయాత్రను 2029 ఎన్నికలకు ముందు పార్టీని పునరుద్ధరించేందుకు ఒక వ్యూహంగా ఖరారు చేసుకున్నారు.

**విజయవాడ**

వైఎస్ఆర్‌సీపీ అధ్యక్షు జగన్మోహన్ రెడ్డి మరోసారి పాదయాత్ర చేయాలని నిర్ణయించుకున్నారు. ఇటీవల కార్యకర్తల సమావేశంలో కూడా ఆయన ప్రకటించారు. ఇప్పుడు వైసీపీ ముఖ్య నేత పేర్ని నాని కూడా ఇదే ప్రకటన చేశారు. కృష్ణా జిల్లాలో జరిగిన పార్టీ సమావేశంలో రెండేళ్ల తర్వాత వైయస్ జగన్ పాదయాత్ర స్టార్ట్ అవుతుందిని.. రాష్ట్రంలోని ప్రతి గ్రామానికి జగన్ గారు వస్తారు.. మీతో మాట్లాడతారని పేర్ని నాని తెలిపారు ప్లీనరీ తర్వాత జిల్లా మీటింగ్స్.. ఆ తర్వాత పాదయాత్ర ఉంటుందన్నారు. రాష్ట్రంలోని ప్రజలతో నేరుగా సంబంధం బలోపేతం చేయడం, యువతను సమీకరించడానికి జగన్ పాదయాత్ర చేయాలనుకుంటున్నారు. జగన్ ఈ పాదయాత్రను 2029 ఎన్నికలకు ముందు పార్టీని - మిగతా3లో

# అమ్మ, పెద్దమ్మ ఇద్దరూ కావాలి

- మన మాతృభాష అమ్మ అయితే, హిందీ మన పెద్దమ్మ లాంటిది"
- ఇది భారతదేశంలోని వివిధ సంస్కృతులను, భాషలను ఒక కామన్ థ్రెడ్‌గా కలుపుతుంది
- "మన దేశంలో వివిధ సంస్కృతులు ఉంటాయి
- అందరినీ హిందీ ఒక కామన్ భాషగా కలుపుతుంది
- హిందీ మనది అనడంలో సిగ్గు ఎందుకు?
- హిందీని ప్రేమిద్దాం, మనదిగా భావిద్దాం."
- జనసేన చీఫ్ పవన్ కల్యాణ్

**హైదరాబాద్**

తెలుగు మన మాతృభాష అమ్మ అయితే, హిందీ మన పెద్దమ్మ లాంటిది" అని జనసేన చీఫ్ పవన్ కల్యాణ్ అన్నారు. హైదరాబాద్‌లో జరిగిన రాజ్య భాషా విభాగ స్వర్ణోత్సవ వేడుకల్లో పవన్ పాల్గొన్నారు. ఈ వేడుకల్లో ఆయన హిందీని రాష్ట్ర భాషగా సమర్థిస్తూ, దాని ప్రాముఖ్యతను గురించి మాట్లాడారు. పవన్ కల్యాణ్ హిందీని - మిగతా3లో







# హెచ్‌సీఏ స్కామ్.. రంగంలోకి ఈడీ

- హెచ్‌సీఏలో కోట్ల రూపాయలు గోల్‌మాల్ జరిగిందనే ఆరోపణల నేపథ్యంలో ఈడీ ఫోకస్
- హెచ్‌సీఏపై నమోదు చేసిన కేసు వివరాలు ఇవ్వాలని సీఐడీకి ఈడీ లేఖ
- ఎఫ్ఐఆర్, రిమాండ్ రిపోర్టు, కేసు వివరాలు, వాంగ్మూలాలు ఇవ్వాలని కోరింది
- సీఐడీ నమోదు చేసిన ఎఫ్ఐఆర్ ఆధారంగా ఈడీ ఈసీఐఆర్ నమోదు

# మనదేశానికి బలమైన ఆర్థిక వనరు జనాభానే



- ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు
- ఒకప్పుడు జనాభా ఎక్కువ ఉన్న దేశాలను చులకనగా చూసేవారు
- ఇప్పుడు ఏ దేశంలో జనం ఉంటే వారికే ఎక్కువ గౌరవం దక్కుతోంది
- ప్రపంచంలో ఎక్కువ జనాభా ఉన్న దేశం భారతదేశం
- మన దేశంలో సుమారు 143 కోట్లమంది ఉండగా.. చైనా జనాభా 130 కోట్లు
- 'రాబోయే రోజుల్లో లోక్‌సభ సీట్లు పెరుగుతాయి
- దక్షిణాదిలో జనాభా పెరగకపోవడంతో లోక్‌సభ సీట్లు తగ్గుతాయి
- జనాభా నియంత్రణ చేయాలంటే అమ్మాయిలు చదువుకోవాలి

**అమరావతి**

భారతదేశానికి బలమైన ఆర్థిక వనరు జనాభానే అని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉద్ఘాటించారు. 'దేశమంటే మట్టి కాదోయ్.. దేశం అంటే మనుషులోయ్' అని గురజాడ అప్పారావు చెప్పారని ముఖ్యమంత్రి గుర్తుచేసుకున్నారు. ఆయన స్ఫూర్తిని అర్థం చేసుకుని మనం ముందుకెళ్లాలని సూచించారు. ఏపీ సచివాలయంలో ఇవాళ (జులై 11, శుక్రవారం) ప్రపంచ జనాభా దినోత్సవ సదస్సులో సీఎం చంద్రబాబు పాల్గొని ప్రసంగించారు. ఏపీలో జనాభా పెరుగుదలపై ఫోకస్ చేశామని చెప్పుకొచ్చారు. - మిగతా3లో



# భారత్‌కు నష్టం కలిగిందని రుజువు చేయగలరా?

- సరిహద్దుకు దూరంగా పాకిస్థాన్‌లోపల ఉన్న తొమ్మిది ఉగ్ర స్థావరాలను టార్గెట్ చేశారు
- అందులో ఒక్క టార్గెట్ కూడా మిస్ కాలేదు
- భారత్‌కే నష్టం జరిగిందంటూ విదేశీ మీడియా అసత్య కథనాలు ప్రసారం చేసింది.
- జాతీయ భద్రతా సలహాదారు అజిత్ ధోవల్ కీలక వ్యాఖ్యలు



# బీహార్‌లో ఓట్ల చోరీకి కుట్ర

- ఈసీపై రాహుల్ విమర్శలు
- బీజేపీ వింగ్‌గా ఈసీఐ పని చేస్తోంది
- మహారాష్ట్రలో చేసినట్టే బీహార్‌లోనూ ఎన్నికల చోరీకి ప్రయత్నాలు చేస్తున్నారు
- ఎన్నికల చోరీకి ఈసీ కొత్త కుట్ర

# జగన్ రోడ్డు మీదకొస్తే తలకాయలు.. మామిడికాయలు పగలాల్సిందే



- మంత్రి పయ్యావుల కేశవ్
- లిక్కర్ స్కామ్‌కు ఐఐటీ ప్రొఫెషనల్స్, ప్రైవేట్ వ్యక్తులను పెట్టుకుని బాక్సులకు బాక్సులు డబ్బులు తరలించారు.
- రాష్ట్రానికి పెట్టుబడులు రాకుండా మెయిల్స్ చేసిన ఉదయ భాస్కర్‌పై కేసులు పెట్టి తీరతామని స్పష్టం
- ఉదయ భాస్కర్ దాదాపు 200 తప్పుడు మెయిల్స్ పెట్టారు
- బుగ్గన నోటికి వచ్చినట్లు పార్టీలో అస్తిత్వం కోసం మాట్లాడుతున్నారు

**అనంతపురం**

లిక్కర్ స్కామ్‌కు సంబంధించి సిట్ దర్యాప్తులో చాలా ఆసక్తికరమైన విషయాలు వెలుగులోకి వస్తున్నాయని మంత్రి పయ్యావుల కేశవ్ అన్నారు. ఈరోజు (శుక్రవారం) జిల్లాలోని కనేకల్ మండల కేంద్రంలో నిర్వహించిన సుపారిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పయ్యావుల మీడియాతో మాట్లాడుతూ.. లిక్కర్ స్కామ్‌కు ఐఐటీ ప్రొఫెషనల్స్, ప్రైవేట్ వ్యక్తులను పెట్టుకుని బాక్సులకు బాక్సులు డబ్బులు తరలించారని ఆరోపించారు. లిక్కర్ స్కామ్‌లో వాస్తవాలు తెలిస్తే భారతదేశం - మిగతా3లో

# 22 మంది మావోయిస్టుల లొంగుబాటు

- మావోయిస్టుల విజ్ఞప్తిని కేంద్ర ప్రభుత్వం పక్కన పెట్టిన సంగతి తెలిసిందే.
- మావోయిస్టులు లొంగిపోవాల్సిందేనని, లేకపోతే ఏరివేత తమ ముందున్న లక్ష్యమని హెచ్చరించిన కేంద్రం
- గత ఏడు నెలల్లో 310కి పైగా లొంగిపోయిన మావోయిస్టులు



# వెంటిలేటర్‌పై ఉన్న ఆర్థిక వ్యవస్థను ఐసీయూలోకి తీసుకొచ్చాం

- వైకాపా ప్రభుత్వ హయాంలో వ్యవసాయశాఖను నిర్వీర్యం చేశారు
- కష్టపడి పండించిన పంట విలువ జగన్‌కు ఏం తెలుసు?
- ఏపీ మంత్రి నిమ్మల రామానాయుడు






# భాజపా నాయకత్వంలో వ్యవస్థలు అతలాకుతలం

- భాజపా ప్రభుత్వం ప్రజల హక్కుల్ని కాలరాస్తోంది
- తమ హక్కుల కోసం దళితులు, ఆదివాసీలు, యువత ఎలా పోరాడాలో తెలుసుకోవాలి
- ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే

# ఒక్క కూటమి ఎమ్మెల్యే అయినా రైతుల్ని పరామర్శించాడా?

- రైతుల కష్టాలను పట్టించుకోని కూటమి ప్రభుత్వం..
- వాళ్లను పరామర్శించడానికి వెళ్తున్న వైఎస్ జగన్‌ను మాత్రం అడ్డుకునే ప్రయత్నాలు
- కూటమి సర్కార్ రైతులను పట్టించుకోవడం లేదు
- మామిడి, పొగాకు, మిర్చి రైతులకు గిట్టుబాటు ధర లేదు
- రైతులు నిలదీస్తున్నా ఈ ప్రభుత్వానికి కనిపించడం లేదా?




**గుంటూరు**

రైతులను ఏమాత్రం పట్టించుకోని కూటమి ప్రభుత్వం.. వాళ్లను పరామర్శించడానికి వెళ్తున్న వైఎస్ జగన్‌ను మాత్రం అడ్డుకునే ప్రయత్నాలు చేస్తోందని వైఎస్సార్‌సీపీ కృష్ణా జిల్లా అధ్యక్షుడు పేర్ని నాని మండిపడ్డారు. బంగారుపాళ్యం పర్యటన సందర్భంగా కూటమి ప్రభుత్వం వ్యవహరించిన తీరుపై శుక్రవారం తాడేపల్లిలోని - మిగతా3లో

# బీహార్‌లో ఓట్ల చోరీకి కుట్ర



**భువనేశ్వర్:** అసెంబ్లీ ఎన్నికల వేళ బీహార్‌లో ఓటర్ల జాబితా సవరణకు ఎన్నికల సంఘం తీసుకున్న నిర్ణయంపై కాంగ్రెస్ సీనియర్ నేత రాహుల్ గాంధీ మరోసారి విమర్శలు గుప్పించారు. బీహార్‌లో 'ఎన్నికల చోరీ' కి ఈసీ కుట్ర పన్నుతోందని అన్నారు. భువనేశ్వర్‌లో శుక్రవారంనాడు జరిగిన 'సంవిధాన్ బచావో సమావేశ్'లో ఆయన మాట్లాడుతూ, బీజేపీ వింగ్‌గా ఈసీఐ పని చేస్తోందని అన్నారు. మహారాష్ట్రలో చేసినట్టే బీహార్‌లోనూ ఎన్నికల చోరీకి ప్రయత్నాలు చేస్తున్నారని ఆరోపించారు. 'రాజ్యాంగంపై బీజేపీ దాడి చేస్తోంది. నిన్న నేను బీహార్‌లో ఉన్నాను. మహారాష్ట్రలో ఏవిధంగా అయితే ఎన్నికల చోరీ జరిగిందో బీహార్‌లోనూ అదే తరహా ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఎన్నికల చోరీకి ఈసీ కొత్త కుట్ర చేస్తోంది. ఈసీ ఏ పని చేయాలో అది చేయకుండా బీజేపీ వింగ్ తరహాలో పనిచేస్తోంది' అని రాహుల్ విమర్శించారు. మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో మహావికాస్ అఘాడి కూటమికి జరిగిన నష్టంపై మాట్లాడుతూ, కొత్తగా కోటి మంది ఓటర్లను అప్పుడు చేర్చారని అన్నారు. లోక్‌సభ, అసెంబ్లీ ఎన్నికల మధ్య కొత్తగా కోటి ఓటర్లు వచ్చి చేరారని, వీళ్లంతా ఎవరో ఎక్కడి నుంచి వచ్చారో ఎవ్వరికీ తెలియదని పేర్కొన్నారు. ఓటర్ల జాబితా, వీడియోగ్రఫీ తమకు ఇవ్వాల్సిందిగా ఎన్నోసార్లు ఈసీని కోరినా నిరాకరించిందని చెప్పారు.

**ఒడిసా సర్కార్‌పై విమర్శలు**

పేద ప్రజలను ఒడిశా ప్రభుత్వం దోచుకుంటోందని రాహుల్ విమర్శించారు. ఇంతకుముందు బీజేడీ ప్రభుత్వం, ఇప్పుడు బీజేపీ ప్రభుత్వం అదే పని చేస్తున్నాయని అన్నారు. ఒకవైపు ఒడిశా పేద ప్రజలు, దళితులు, వెనుకబడిన తరగతులు, రైతులు, కార్మికులు ఉంటే మరోవైపు ఐదారుగురు బిలియనీర్లు, బీజేపీ ప్రభుత్వం ఉన్నాయని చెప్పారు. వీరి మధ్య పోరాటం కొనసాగుతూనే ఉందన్నారు. కాంగ్రెస్ కార్యకర్తలు ఒక్కరు మాత్రమే దీనిపై పోరాడుతున్నారని చెప్పారు.

**గౌతమ్ అదానీ కోసమే రథాలను ఆపారు..**

రథయాత్ర సందర్భంగా పూరీ జగన్నాథుని రథాలను గౌతమ్ అదానీ కోసమే ఆపారని రాహుల్ గాంధీ ఆరోపించారు. 'ఒడిశా ప్రభుత్వాన్ని అదానీ నడుపుతున్నారు. అదానీ నరేంద్ర మోదీని నడుపుతున్నారు. జగన్నాథుని రథాలను లాగుతున్నప్పుడు లక్షలాది మంది అందులో పాల్గొన్నారు. అప్పుడొక డ్రామా జరిగింది. అదానీ, ఆయన కుటుంబ సభ్యుల కోసం రథాలను ఆపారు. దీనిని బట్టే ఒడిశా ప్రభుత్వం గురించి అందరూ అర్థం కోవచ్చుకోవచ్చు' అని రాహుల్ చెప్పారు.

# అమెరికాలో.. 1300 మంది దౌత్యవేత్తలు, సివిల్ సర్వెంట్ల తొలగింపు!



ఇంటర్నెట్ డెస్క్: అమెరికాలో ఉద్యోగాల కుదింపు ప్రక్రియ మళ్లీ మొదలైంది. తాజాగా విదేశాంగ శాఖలో చర్యలు చేపట్టిన ట్రంప్ యంత్రాంగం.. 1300 మంది ఉన్నతాధికారులను తొలగించేందుకు సిద్ధమైంది. ఈ జాబితాలో 1107 మంది సివిల్ సర్వెంట్లు, స్థానికంగా పనిచేస్తున్న 246 మంది దౌత్యవేత్తలు ఉన్నట్లు తెలిసింది. వీరికి లేఆఫ్ నోటీసుల జారీ మొదలైనట్లు సంబంధిత వర్గాలు వెల్లడించాయి. నోటీసులు అందుకున్న దౌత్యవేత్తలు సివిల్ సర్వెంట్లు 120 రోజులపాటు సెలవుల్లో ఉంటారని, ఆ తర్వాత అధికారికంగా ఉద్యోగం నుంచి తొలగించనున్నట్లు తెలిసింది. అయితే, వీరిలో ఎక్కువ మందికి 60 రోజుల సమయమే ఇచ్చినట్లు వార్తలు వస్తున్నాయి. శాఖల పునర్వ్యవస్థీకరణలో భాగంగా దౌత్య ప్రాధాన్యాలపై దృష్టి పెట్టామని తాజా నోటీసుల్లో పేర్కొన్నట్లు సమాచారం. ఈ ప్రణాళికను అధ్యక్షుడు ట్రంప్, విదేశాంగ మంత్రి మార్కో రూబియోతో పాటు వీరి మిత్రపక్షాలు ప్రశంసిస్తున్నప్పటికీ.. ప్రస్తుత, మాజీ దౌత్యవేత్తలు మాత్రం తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. విదేశాల్లో ఇప్పటికే ఉన్న ముప్పుతోపాటు భవిష్యత్తులో ఎదురయ్యే సవాళ్లను ఎదుర్కొనే సామర్థ్యాన్ని తాజా చర్యలు బలహీనపరుస్తాయని ఆందోళన వ్యక్తం చేశారు.

ఈ విభాగంలో ఉద్యోగాల కోతలను నిలిపివేయాలని కోరుతూ అమెరికన్ ఫారెన్ సర్వీసెస్ అసోసియేషన్ గత నెలలోనే ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది. విదేశీ సేవలందించే ఈ విభాగానికి అంతరాయం కలిగించడం జాతీయ ప్రయోజనాలను ప్రమాదంలో పడేస్తుందని, ప్రపంచవ్యాప్తంగా ఉన్న అమెరికన్లపై ప్రభావం పడుతుందని సంస్థ అధ్యక్షుడు టామ్ యజ్‌గెర్డీ పేర్కొన్నారు. అమెరికా ప్రభుత్వ వ్యయాల తగ్గింపు ప్రణాళికలో భాగంగా పెద్ద ఎత్తున ఫెడరల్ ఉద్యోగులను ట్రంప్ యంత్రాంగం తొలగిస్తున్న విషయం తెలిసిందే. ఇప్పటికే యూఎస్‌ఎయిడ్, రెవెన్యూ సర్వీసెస్‌తోపాటు అనేక విభాగాల్లో భారీ సంఖ్యలో ఉద్యోగులను తొలగించారు. అయితే, ట్రంప్ దూకుడుకు కొన్ని స్థానిక న్యాయస్థానాల్లో చుక్కెదురు కాగా.. ఇటీవల సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పు ఈ కోతలకు మార్గం సుగమం చేసింది. ఈ నేపథ్యంలోనే మరోసారి ఉద్యోగుల తొలగింపు ప్రక్రియను ట్రంప్ యంత్రాంగం మొదలుపెట్టినట్లు తెలుస్తోంది.

# కడప ఉక్కు విభజన హామీల అమలు కోసం డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో ఈనెల 18న చలో ఢిల్లీ

**బద్వేల్ జూలై 11 (ప్రజా జ్యోతి న్యూస్)** కేంద్ర ప్రభుత్వం విభజన చట్టంలోని ప్రధాన అంశం అయినటువంటి విభజన హామీలు అందులో మరి ముఖ్యమైనది కడప ఉక్కు పరిశ్రమ హామీలను కేంద్రం పూర్తిగా విస్మరించిందని వీటి అమలు సాధన కోసం డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో ఈ నెల 18న చలో ఢిల్లీ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ముడియం చిన్ని తెలిపారు. శుక్రవారం డివైఎఫ్ఐ బద్వేల్ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో చలో ఢిల్లీ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ముడియం చిన్ని మాట్లాడుతూ వెనుకబడినటువంటి రాయలసీమకు వేల మందికి ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించే కడప ఉక్కు పరిశ్రమ ఏర్పాటు చేయడంలో కేంద్రం పూర్తిగా విఫలం చెందిందన్నారు. విభజన చట్టంలో స్పష్టంగా చట్టబద్ధంగా రాసుకున్నటువంటి కడప ఉక్కు పరిశ్రమను కేంద్రం ఇప్పటివరకు ఒక్క రూపాయి కూడా నిధులు కేటాయించకపోవడం చూస్తే ఈ ప్రాంతం పై ఉన్నటువంటి వివక్షత స్పష్టంగా అర్థం అవుతుందన్నారు. కడప ఉక్కు పరిశ్రమ వస్తే ప్రత్యక్షంగా పరోక్షంగా వేల మందికి ఉద్యోగ ఉపాధి అవకాశాలు లభించడం కాకుండా రాయలసీమ చుట్టుపక్కల ప్రాంతాలు అభివృద్ధి జరిగే అవకాశం ఉంటుందన్నారు. ముఖ్యంగా కరువు తాలుడుతున్నటువంటి రాయలసీమ ప్రాంత ప్రజలకు వలసలు వెళ్లడం తగ్గుతుందన్నారు. అంతేకాకుండా యువజన హామీల్లో మరో ప్రధానమైనటువంటి అంశం రాయలసీమకు బుందేల?ండ్ తరహా ప్యాకేజీ ఇస్తామని చెప్పి నేటికి కూడా అమలు చేయలేదు. రాష్ట్ర ప్రభుత్వాలు సైతం ఏ ప్రభుత్వం ఏర్పడిన కడప ఉక్కు పరిశ్రమలు ఒక టెంకాయ కొట్టే పరిశ్రమగా శంకుస్థాపన పరిశ్రమగా చూస్తున్నారు తప్ప పనులు ప్రారంభించే పరిశ్రమగా ఎవరు ఏర్పాటు చేయడం లేదన్నారు. చంద్రబాబు నాయుడు మహానాడు వేదికగా 10 రోజులలో ఉక్కు పరిశ్రమ పనులు ప్రారంభిస్తామని చెప్పి వెళ్లడం జరిగిందని నేటికి నెల గడిచిన ఇంతవరకు ఉక్కు పరిశ్రమ ప్రారంభంలోనే ఒకటి జరగలేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వం తో కీలకంగా ఉన్నటువంటి సందర్భంలో కడప ఉక్కు పరిశ్రమ విభజన హామీల అమలు సాధన ఇప్పుడే సరైన అవకాశం ఉంటుందన్నారు. కానీ ఆ రీతిలో రాష్ట్ర ప్రభుత్వం విభజన హామీలు కడప ఉక్కు పరిశ్రమ సాధన కోసం తన వంతు పాత్ర పోషించడం లేదని కేవలం ఏపీ అంటే అమరావతి పోలవరం అన్నట్టుగా నిధులు అభివృద్ధి అంతా ఆ



స్థాయిలోనే ప్రభుత్వం చూస్తుందని ప్రధాన హామీలు అయినటువంటి రాయలసీమ ప్రాంతాన్ని విస్మరిస్తుందన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వాన్ని నిలదీసి కడప ఉక్కు నిధులు రాబట్టాలని పనులు ప్రారంభించాలని ఇక్కడ యువతకు ఉపాధి అవకాశాలు తీసుకువచ్చి వలసల నివారణకు చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో డివైఎఫ్ఐ బద్వేల్ పట్టణ అధ్యక్ష కార్యదర్శులు ఎస్కే మస్తాన్ షరీఫ్, ఎస్ కే ఆదిల్, పట్టణ నాయకులు ఓబుల్ రెడ్డి, సుధాకర్, నరసింహ, నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# ఆరేళ్ల పాపను పెళ్లాడాడు.. మూడేళ్లు ఆగాలన్న సర్కారు!

**తాలిబన్ల అఫ్గాన్‌లో ఘోరం**

తాలిబన్ల అఫ్గానిస్తాన్‌లో బాల్య వివాహాలు నానాటికీ విచ్చలవిడిగా పెరిగిపోతున్నాయి. ఆ ఘోరాల పరంపరకు పరాకాష్ట వంటి ఉదంతం తాజాగా దక్షిణ అఫ్గాన్‌లో చోటుచేసుకుంది! 45 ఏళ్ల వయసున్న ఓ ప్రబుద్ధుడు ఆరేళ్ల పాపను పెళ్లాడాడు. కాసుల కక్కుర్తితో తండ్రే ఆ చిన్నారిని పెళ్లి పేరిట ఇలా సదరు కామాంధునికి కట్టబెట్టాడట. ఇదే ఘోరమంటే, దీనిపై తాలిబన్ సర్కారు మరీ అరాచకంగా స్పందించింది. 'నువ్వు చేసిన పని మమ్మల్ని షాక్‌కు గురి చేసింది. అంత చిన్న వయసు పాపను పెళ్లాడకుండా ఉండాల్సింది. కనీసం తనకు తొమ్మిదేళ్లు వచ్చేదాకా, అంటే మరో మూడేళ్ల దాకా కాపురానికి తీసుకెళ్లడానికి వీల్లేదు' అని సదరు నవ వరుడిని ఆదేశించింది. అతనితో పాటు పాప తండ్రిని లాంఛనంగా అరెస్టు చేసింది. అమెరికాకు చెందిన అఫ్గాన్ సంస్థ ఏఎంయూ.టివి ఈ మేరకు పేర్కొంది. మనవాడికి అప్పటికే రెండు పెళ్లిళ్లయ్యాయట. పాప ప్రస్తుతానికి తల్లి దగ్గరే ఉన్నట్టు స్థానిక మీడియా పేర్కొంది. ఇదెక్కడి పాడు పని అంటూ సోషల్ మీడియాలో తీవ్ర దుమారం రేగుతోంది. చిన్న పాప పక్కన పెళ్లి దుస్తుల్లో ఉన్న వరుని ఫొటోలు వైరల్‌గా మారాయి. మానవ హక్కుల సంఘాలు కూడా తాలిబన్ల తీరుపై దుమ్మెత్తిపోస్తున్నాయి.



**రూపురేఖలను బట్టి రేటు!**

అఫ్గాన్‌లో అమల్లో ఉన్న దుర్మార్గమైన వాల్వార్ సంప్రదాయం మేరకు ఈ పెళ్లి జరిగింది. ఇందులో వధువు శరీరాకృతి, చదువు తదితరాల ఆధారంగా తనకు ధర నిర్ణయిస్తారు. అది చెల్లించిన వాడికిచ్చి పెళ్లి చేస్తారు. 2021లో తాలిబన్లు అఫ్గాన్‌ను హస్తగతం చేసుకున్న నాటినుంచీ బాల్య వివాహాలు పెచ్చరిల్లాయి. దుర్భర దారిద్ర్యం దీనికి తోడైంది. పిల్లలను పెంచలేక తల్లిదండ్రులు ఇలా ఆడపిల్లలను పెళ్లి సాకుతో అయినకాడికి అమ్ముకుంటున్నారు. దేశంలో అమ్మాయిలకు అసలు కనీస వివాహ వయసు నిబంధనే లేదు. అమ్మాయిల చదువుపై నిషేధం విధించడంతో అఫ్గాన్‌లో కొన్నేళ్లుగా బాల్య వివాహాలు దేశంలో ఏకంగా 45 శాతానికి పెరిగినట్టు ఐరాస నివేదిక పేర్కొంది.

## భారత్‌కు నష్టం కలిగిందని రుజువు చేయగలరా?



పహల్గాం ఉగ్రదాడికి ప్రతీకారంగా భారత్ చేపట్టిన ఆపరేషన్ సిందూర్‌పై జాతీయ భద్రతా సలహాదారు అజిత్ ధోవల్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఆపరేషన్ సమయంలో పాకిస్థాన్ జరిపిన దాడుల్లో భారత్‌వైపు భారీగా నష్టం జరిగిందంటూ విదేశీ మీడియా చేస్తున్న ప్రచారాన్ని ఆయన తిప్పికొట్టారు. భారత్‌కు నష్టం జరిగిందని రుజువు చేసే ఒక్క ఫొటో అయినా చూపించగలరా అని సవాల్ విసిరారు. చెన్నైలో జరిగిన ఐఐటీ మద్రాస్ 62వ స్నాతకోత్సవ కార్యక్రమంలో అజిత్ ధోవల్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. 23 నిమిషాల పాటూ జరిగిన ఈ ఆపరేషన్‌లో సరిహద్దుకు దూరంగా పాకిస్థాన్‌లోపల ఉన్న తొమ్మిది ఉగ్ర స్థావరాలను టార్గెట్ చేసినట్లు చెప్పారు. అందులో ఒక్క టార్గెట్ కూడా మిస్ కాలేదని.. నిర్దేశించిన లక్ష్యాలను ఖచ్చితత్వంతో ఛేదించినట్లు వివరించారు. 'ఆపరేషన్ సిందూర్ సమయంలో భారత్‌పై పాక్ అలా దాడి చేసింది. ఇంత నష్టం జరిగిందంటూ విదేశీ మీడియా అసత్య కథనాలు ప్రసారం చేసింది. కానీ భారత్‌కు ఈ ఆపరేషన్‌లో ఎలాంటి నష్టం జరగలేదు. ఏ ఒక్కటీ ధ్వంసం కాలేదు. భారత్‌కు నష్టం జరిగిందని రుజువు చేసే ఒక్క ఫొటో అయినా చూపించగలరా..? దాడి తర్వాత పాక్‌లోని 13 వైమానిక స్థావరాలు ధ్వంసమైన ఫొటోలు మాత్రమే బయటకు వచ్చాయి. భారత్‌కు నష్టం జరిగినట్లు ఒక్క ఫొటో కూడా రాలేదు. భారత్‌కు చెందిన ఆయుధ స్థావరాలపై చిన్నగీత కూడా పడలేదు' అని అజిత్ ధోవల్ వ్యాఖ్యానించారు.

## 22 మంది మావోయిస్టుల లొంగుబాటు



**చత్తీస్‌గఢ్:** తమతో చర్చలు జరపాలన్న మావోయిస్టుల విజ్ఞప్తిని కేంద్ర ప్రభుత్వం పక్కన పెట్టిన సంగతి తెలిసిందే. మావోయిస్టులు లొంగిపోవాల్సిందేనని, లేకపోతే ఏరివేత తమ ముందున్న లక్ష్యమని కేంద్రం హెచ్చరించింది. ఈ నేపథ్యంలో విడతల వారీగా మావోయిస్టులు లొంగిపోతున్నారు. తాజాగా మరో 22 మంది మావోయిస్టులు లొంగిపోఆయరు. ఈరోజు(శుక్రవారం,. జూలై 11) నారాయణపూర్ ఎస్పీ ఎదుట మావోయిస్టులు లొంగిపోయారు. లొంగిపోయిన 22 మంది మాదోయిస్టుల్లో 8 మంది మహిళలున్నారు. లొంగిపోయిన మావోయిస్టులపై రూ. 37 లక్షల రివార్డ్ ఉంది. వరుస ఎన్‌కౌంటర్ల నేపథ్యంలో మావోయిస్టులు సరెండర్ అవుతున్నారు. గత నెలలో కొత్తగూడెం ఎస్పీ ముందు 12 మంది మావోయిస్టులు లొంగిపోయారు. లొంగిపోయిన మావోయిస్టుల్లో ముగ్గురు మహిళా మావోయిస్టులున్నారు. గత ఏడు నెలల్లో 310కి పైగా మావోయిస్టులు లొంగిపోయారు. మావోయిస్టు అగ్రనేతలు ఎక్కడున్నారు.. వారి కదలికలు ఎలా ఉన్నాయనే దానిపై పోలీస్ ఇంటెలిజెన్స్ విభాగం తీవ్రంగా శ్రమిస్తోంది. ఇందుకోసం మానవ వనరులతోపాటు ఆధునిక టెక్నాలజీని ఉపయోగిస్తోంది. ఈ క్రమాన అనేక మంది అగ్రనేతలకు సంబంధించిన జాడ తెలిసిన వెంటనే కూంబింగ్ మొదలుపెట్టారు. మావోలకు పట్టున్న ప్రాంతాల నుంచి వారిని బయటకు రప్పించేలా వ్యూహాత్మకంగా సెర్చ్ ఆపరేషన్లు చేపట్టారు. భద్రతా దళాలకు ప్రతికూల పరిస్థితులు తక్కువగా ఉండే చోటుకు మావోలు వచ్చాక కూంబింగ్ తీవ్రతరం చేశారు. ఈ ఏడాది అగ్రనేతలు చనిపోయిన ఎదురుకాల్పుల్లో ఈ తరహా వ్యూహాలనే ఎక్కువగా అమలు చేసినట్టు సమాచారం. ఇదే మాదిరి మడావి హిడ్మా, బార్సే దేవా విషయంలోనూ పది రోజుల కిందట ఆపరేషన్ మొదలైనట్టు తెలుస్తోంది.

## భాజపా నాయకత్వంలో వ్యవస్థలు అతలాకుతలం



**భువనేశ్వర్:** భాజపా నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వంపై ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే విమర్శలు గుప్పించారు. రాజ్యాంగం నుంచి లౌకికవాదం, సామ్యవాద స్ఫూర్తిని తొలగించేందుకు భాజపా ప్రయత్నిస్తోందని ఆరోపించారు. భువనేశ్వర్‌లో శుక్రవారం నిర్వహించిన 'సంవిధాన్ బచావో' కార్యక్రమంలో ఖర్గే మాట్లాడారు. భాజపా నాయకత్వంలో వ్యవస్థలు అతలాకుతలమయ్యాయని మండిపడ్డారు. భాజపా ప్రభుత్వం ప్రజల హక్కుల్ని కాలరాస్తోందని దుయ్యబట్టారు. తమ హక్కుల కోసం దళితులు, ఆదివాసీలు, యువత ఎలా పోరాడాలో తెలుసుకోవాలన్నారు. ఒడిశాలోని ప్రభుత్వ అధికారులు, దళితులపై భాజపా మద్దతుదారులు దాడులకు దిగుతున్నారని, ఇది సరికాదని ఖర్గే హెచ్చరించారు. కాంగ్రెస్ హయాంలో దేశవ్యాప్తంగా 160 ప్రభుత్వరంగ సంస్థల్ని ఏర్పాటు చేస్తే.. భాజపా ప్రభుత్వం వాటిలో 23 సంస్థల్ని ప్రైవేటీకరణ చేసిందని మండిపడ్డారు. ఎన్డీయే ప్రభుత్వం పేద ప్రజల అభ్యున్నతి కోసం పని చేయడం లేదని, ప్రైవేటు వ్యక్తులకు వత్తాసు పలుకుతోందని విమర్శించారు.

## హమాస్‌కు ఇది హనీమూన్ పీరియడ్.. నెతన్యాహు స్ట్రాంగ్ వార్నింగ్



**టెలీ అవీవ్:** ఇజ్రాయెల్, హమాస్ మధ్య కాల్పులు విరమణ ఒప్పందం విషయమై ఇజ్రాయెల్ ప్రధాన మంత్రి బెంజమిన్ నెతన్యాహు సంచలన వ్యాఖ్యలు చేశారు. 60 రోజుల పాటు తాత్కాలిక కాల్పుల విరమణలో భాగంగా బందీల విడుదల సక్రమంగా జరగని పక్షంలో హమాస్‌ను సమూలంగా నాశనం చేస్తామని నెతన్యాహు హెచ్చరించారు. ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహు తాజాగా హమాస్ చెరలో ఉన్న బందీల కుటుంబ సభ్యులను కలిశారు. అనంతరం, నెతన్యాహు మాట్లాడుతూ.. హమాస్ చెరలో ఉన్న బందీలను కచ్చితంగా తిరిగి తీసుకువస్తాం. తాత్కాలిక కాల్పుల విరమణ సమయంలో సాధ్యమైనంత వరకు బందీలను విడిపిస్తాం. హమాస్‌పై ఇజ్రాయెల్ చేస్తున్న యుద్ధం ఇంకా ముగియలేదు. తాత్కాలిక కాల్పుల విరమణ మా ప్రభుత్వ అంతిమ లక్ష్యాన్ని సాధించకుండా నిరోధించింది. ఇరాన్‌పై చారిత్రాత్మక విజయం తర్వాత హమాస్ విషయమై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మాతో చర్చలు జరిపారు. అందులో భాగంగానే ఇజ్రాయెల్ కాల్పుల విరమణకు అంగీకరించింది. చర్చల తర్వాత 60 రోజుల కాల్పుల విరమణకు సిద్ధంగా ఉన్నామని తెలిపాం. గాజాలో పూర్తి నిరాయుధీకరణ, సైనికీకరణను తొలగించడం, బంధీలను విడుదల చేయడం వంటి అంశాలు ఇందులో ఉన్నాయి. 60 రోజుల సమయంలో ఇవన్నీ జరిగితే ఇజ్రాయెల్ మళ్లీ దాడులు చేయదు. ఒకవేళ హమాస్ కనుక మళ్లీ కాల్పులు విరమణను ఉల్లంఘిస్తే.. ఈసారి ఇజ్రాయెల్ దాడులు మరింత బలంగా ఉంటాయి. హమాస్‌ను లేకుండా చేసి ఇజ్రాయెల్ భద్రతను పునరుద్ధరించే వరకు మేము ఆగము' అని హెచ్చరించారు. ఉగ్రవాదంపై పోరాటంలో ఇజ్రాయెల్‌కు చాలా గొప్ప విజయాలు ఉన్నాయి. ఇజ్రాయెల్ యోధుల ధైర్యసాహసాల కు ధన్యవాదాలు. మేము హమాస్ సైనిక సామర్థ్యాలను చాలావరకు నిర్వీర్యం చేశాం. హమాస్ విషయంలో మేము దౌత్యం, సైనిక శక్తి కలయిక ద్వారా పనిచేయాలనుకుం టున్నాము. దౌత్యం పని చేయకపోతే సైనిక శక్తి తమ పని తాము చూసుకుంటుందని హెచ్చరించారు. ఏదో ఒక విధంగా ఇజ్రాయెల్ అనుకున్న లక్ష్యాన్ని చేరుతుందని స్పష్టం చేశారు.

# అమ్మ, పెద్దమ్మ ఇద్దరూ కావాలి

-మొదటిపేజీ తరువాయి

"రాష్ట్ర భాష"గా అభివర్ణించారు, ఇది భారతదేశంలోని వివిధ సంస్కృతులను, భాషలను ఒక కామన్ థ్రెడ్‌గా కలుపుతుందని పేర్కొన్నారు. "మన దేశంలో వివిధ సంస్కృతులు ఉంటాయి. అందరినీ హిందీ ఒక కామన్ భాషగా కలుపుతుంది. హిందీ మనది అనడంలో సిగ్గు ఎందుకు? హిందీని ప్రేమిద్దాం, మనదిగా భావిద్దాం." అని పిలుపునిచ్చారు. హిందీని నేర్చుకోవడం ద్వారా భారతీయులు మరింత బలపడతారని, ఇది జాతీయ సమైక్యతకు దోహదపడుతుందని అభిప్రాయపడ్డారు. "హిందీ నేర్చుకోవడం అంటే మన ఉనికిని కోల్పోవడం కాదు, మరింత బలపడటం" అని పవన్ స్పష్టం చేశారు. ఇంగ్లీష్ నేర్చుకోవడం వలనే కదా ఐటీ రంగంలో అందిపుచ్చుకోగలిగాం. అలాంటిది దేశం మొత్తం మీద ఎక్కువ శాతం జనాభా మాట్లాడే హిందీ భాష నేర్చుకోవడం వల్ల ప్రయోజనమే కానీ నష్టం వచ్చే పరిస్థితి ఏం లేదన్నారు. తమిళం, తెలుగు, కన్నడ, మలయాళం వంటి భారతీయ భాషలను మాతృభాషలుగా గౌరవించాలని, అయితే హిందీని



"పెద్దమ్మ" లాంటి భాషగా భావించాలని సూచించారు. ఇంట్లో మాతృభాషను మాట్లాడవచ్చని, కానీ రాష్ట్ర , దేశ సరిహద్దులను దాటినప్పుడు హిందీ రాష్ట్ర భాషగా ఉపయోగపడుతుందని అన్నారు. హిందీపై రాజకీయాలు చేయడం సరికాదని, కొందరు దీనిని రాజకీయ అస్త్రంగా ఉపయోగిస్తున్నారని ఆయన విమర్శించారు. విదేశీయులు భారతీయ భాషలను నేర్చుకుంటున్న సమయంలో, భారతీయులు హిందీపై భయం లేదా ద్వేషం చూపడం దురదృష్టకరమని అన్నారు. "ఒకపక్క విదేశీయులు మన భాషలు నేర్చుకుంటుంటే, మనకు మన హిందీ భాషపై ఎందుకు భయం, ద్వేషం చూపిస్తున్నామని పవన్ కల్యాణ్ ప్రశ్నించారు. ఉదాహరణకు సినిమాల పరంగా చూసుకుంటే సౌత్ ఇండియన్ సినిమాలలో 31 శాతం శాతం సినిమాలు హిందీలో డబ్ అయ్యి ఆదాయం వస్తుంది. ఇలా వ్యాపారాలకు హిందీ కావాలి, నేర్చుకోడానికి మాత్రం హిందీతో ఇబ్బందేంటి అని పవన్ ప్రశ్నించారు. ఖుషీ సినిమాలో ఏ మేర జహా అని ఎందుకు పెట్టాలంటే అప్పట్లోనే నాకు హిందీ భాష పైన ఉన్న గౌరవం. ఒక తెలుగు సినిమాలో హిందీ పాట పెట్టాల్సిన అవసరం ఎందుకు ఒచ్చింది అంటే మాతృ భాష తెలుగు ఐతే రాష్ట్ర భాష హిందీ ఇది చెప్పడానికే చేసాను అలా అని తెలిపారు. తమిళనాడు, కర్ణాటకతో పాటు మహారాష్ట్రలోనూ హిందీ వివాదం ఉంది. ఈ క్రమంలో పవన్ కల్యాణ్ హిందీని రాష్ట్ర భాషగా, జాతీయ సమైక్యతకు సాధనంగా సమర్థిస్తూ, మాతృభాషలకు గౌరవం ఇవ్వాలని సూచించడం ఆసక్తికరంగా మారింది.

# పాదయాత్రలే తారక మంత్రమా

-మొదటిపేజీ తరువాయి

పునరుద్ధరించేందుకు ఒక వ్యూహంగా ఖరారు చేసుకున్నారు. ఈ పాదయాత్ర జిల్లా స్థాయి సమావేశాలు , ప్లీనరీ సమావేశం తర్వాత ప్రారంభమవుతుందని ఇప్పటికే ప్రకటించారు. గతంలో జగన్ ప్రజా సంకల్ప యాత్ర పేరుతో 2017 నుంచి 2019 వరకు 3,648 కిలోమీటర్లు పాదయాత్ర చేశారు. 341 రోజులలో 134 నియోజకవర్గాల గుండా పాదయాత్ర సాగింది. ఈ సారి పాదయాత్ర కూడా రాష్ట్రవ్యాప్తంగా గ్రామ స్థాయిలో ప్రజలతో మాట్లాడుతూ సాగుతుందని వైసీపీ వర్గాలు చెబుతున్నాయి. ఈ పాదయాత్ర రాష్ట్రంలోని అన్ని జిల్లాలను కవర్ చేస్తుందని, ప్రత్యేకించి రైతులు, మహిళలు, యువత, మరియు వెనుకబడిన వర్గాల సమస్యలపై దృష్టి సారిస్తుందని జగన్ చెబుతున్నారు. 2024 ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికలలో జూఖీఅఖ 151 నుండి 11 సీట్లకు పడిపోయింది. జగన్ తన పార్టీని పునరుద్ధరించేందుకు ఈ పాదయాత్ర మాత్రమే మార్గంగా భావిస్తున్నారు. పాదయాత్రకు ముందు, జగన్ జిల్లా స్థాయి పర్యటనలు చేపడతారు. ఏపీ రాజకీయాల్లో పాదయాత్రలకు ఓ ప్రత్యేకమైన స్థానం ఉంది. చంద్రబాబు అధికారంలో ఉన్నప్పుడు వైఎస్ రాజశేఖర్ రెడ్డి పాదయాత్ర చేయడం ద్వారా 2014లో అధికారంలోకి వచ్చారు. ఆ తర్వాత ప్రతి ఎన్నికకు ముందు ప్రతిపక్ష నేతలు పాదయాత్ర చేయడం కామన్‌గా వస్తోంది. 2009లో చంద్రబాబు పాదయాత్ర చేయ లేదు కానీ.. బస్సు యాత్ర చేశారు. అయితే ఆ ఎన్నికల్లో టీడీపీ గెలవలేకపోయింది. 2014 ఎన్నికలకు ముందు చంద్రబాబు పాదయాత్ర చేశారు. ఆ సమయంలో జగన్మోహన్ రెడ్డి జైల్లో ఉన్నారు. జగన్ మోహన్ రెడ్డికి బదులుగా ఆయన సోదరి షర్మిల రెండు తెలుగు రాష్ట్రాల్లోనూ పాదయాత్ర చేశారు. కానీ టీడీపీ విజయం సాధించింది. ఆ తర్వాత 2019 ఎన్నికల కోసం జగన్ పాదయాత్ర చేశారు. ఆయన ఘన విజయం సాధించారు. మళ్లీ 2024 ఎన్నికల కోసం టీడీపీ కోసం నారా లోకేష్ పాదయాత్ర చేశారు. టీడీపీ ఘన విజయం సాధించింది. అదే ట్రెండ్ ను కొనసాగిస్తూ.. రెండేళ్ల పాటు పాదయాత్ర చేయాలని జగన్ నిర్ణయించుకున్నారు.

# అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా టిడ్కో భవనాలు

**కాకినాడ :** కాంద్రకోట గుర్తుంది కదా... గ్రామంలో అదృశ్య శక్తి తిరుగుతుందంటూ తీవ్ర అలజడి రేగడంతో నెల రోజుల పాటు ఆ గ్రామస్తులు కంటిమీద కునుకులేకుండా ఉన్నారు. అదిగో దెయ్యం అంటే ఇదిగో దెయ్యం అంటూ ఆగ్రామంలో తీవ్ర భయాందోళనల మధ్య ఎవ్వరిని కదిపినా భయపడుతూ దెయ్యం గురించి చెప్పిన వారే కనిపించారు. బోడసకుర్రు టిడ్కో భవనాల సముదాయం అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా నిలుస్తోందని పలువురు ఆరోపిస్తున్నారు. ప్రభుత్వం నుంచి ఫ్లాట్లు పొందిన వారిలో చాలా మందికి సొంత ఇళ్లు ఉన్నందున ఇక్కడకు వచ్చి నివాసం ఉండడం లేదని, అయితే వారు అద్దెలకు ఇవ్వడంతో కొంత మంది ఈ భవనాల్లో అసాంఘిక కార్యకలాపాలు నిర్వహిస్తున్నారని, అలాగే ఇక్కడ పలు దొంగతనాలు కూడా జరుగుతున్నాయని, రాత్రి వేళల్లో అపరిచిత వ్యక్తులు కూడా ఇక్కడకు వస్తున్నారని అంటున్నారు.. అయితే దెయ్యం తిరుగుతుందన్న పుకార్లు కొందరు సృష్టించినవా లేక నిజంగా అదృశ్య శక్తి తిరుగుతుందా అన్నది తేలాల్సి ఉంది. అక్కడ లక్షల రూపాయలు ఖర్చుచేసి యజ్ఞాలు చేశారు. జనవిజ్ఞాన వేదిక ప్రతినిధులు వచ్చి ఇవి అపోహ మాత్రమే అంటూ మూఢనమ్మకాలను నమ్మవద్దు అంటూ అవగాహన కల్పించారు.. అక్కడ సద్దుమనిగింది.. ఇప్పుడు అటువంటి పరిస్థితే ఓ గ్రామంలో నెలకొంటోంది. రాత్రి అయితే చాలు బయటకు వచ్చేందుకు చాలా భయపడిపోతున్నారు. బాబోయ్ దెయ్యం తిరుగుతుందంటూ బెంబేలెత్తిపోతున్నారు. అంబేడ్కర్ కోనసీమ జిల్లాలో వైనతేయకు ఆనుకుని ఉన్న గ్రామమే బోడసకుర్రు.. ఇది 216 జాతీయ రహదారిని ఆనుకుని ఉన్న గ్రామం కాగా ఈ గ్రామంలో అమలాపురం పట్టణంలో ఇళ్లు లేని వారి కోసం 2016లో టిడ్కో భవనాలు నిర్మించింది అప్పటి ప్రభుత్వం.. ఈ భవనాలు నిర్మాణాలు పూర్తి అయిన లబ్ధిదారులకు ఇవ్వని క్రమంలో కోవిడ్ సమయంలో ఐసోలేషన్ వార్డులుగా ఈ భవనాలను ఆరోగ్యశాఖ ద్వారా వినియోగించారు. అప్పట్లో కోనసీమవ్యాప్తంగా కోవిడ్ బారిన పడి ఐసోలేషన్‌లో



ఉండాల్సిన వారిని ఇక్కడికే తరలించి వారికి భోజన, వైద్య సదుపాయాలు కల్పించింది అప్పటి ప్రభుత్వం.. ఆ తరువాత వీటిని లబ్ధిదారులకు అందించింది. అప్పటి నుంచి ఈ టిడ్కో భవనాల్లో ఫ్లాట్‌లు దక్కించుకున్న వారు చాలా మంది అక్కడే నివాసం ఉంటున్నారు. ప్రస్తుతం ఇదో చిన్న గ్రామంగా ఉన్న పరిస్థితి కనిపిస్తోంది. ఇక్కడ దాదాపు 1000కుపైగా కుటుంబాలు నివసిస్తున్నాయి. అయితే గత కొన్ని రోజులుగా ఈ టిడ్కో భవనాల సముదాయంలో దెయ్యం తిరుగుతందన్న పుకార్లు షికార్లు చేస్తున్నాయి. రాత్రి అయితే చాలు ఒంటరిగా బయటకు వచ్చేందుకు తీవ్ర భయపడిపోతున్నారట. టిడ్కో భవనాల్లో దెయ్యం తిరుగుతుందన్న ప్రచారాన్ని అందులో నివసిస్తున్న వారే కొందరు కొట్టి పడేస్తున్నారు. తాము ఇక్కడే ఉంటున్నామని, అర్ధరాత్రిళ్లు ఇంటికి ఒంటరిగా వస్తున్న సందార్భలు చాలానే ఉంటాయని, అయితే అవేమీ ఇక్కడ కనిపించలేదన్నారు ఇక్కడే నివాసం ఉంటున్న బీఎస్పీ నాయకుడు వడ్డి వీరాస్వామి.. తాను ఇటీవలే అమావాస్య రోజున ఒంటరిగా ఈ ప్రాంతం అంతా కూడా తిరిగానని, అయితే తనకు దెయ్యం కనపడ్డది లేదన్నారు. దెయ్యం ఉంటే కొంతమందికి కనిపిస్తుందన్న వాదన నిజం అయ్యేలా తనకు కనిపించాలి కదా అంటూ ప్రశ్నిస్తున్నారు.. అయితే ఇక్కడే నివసిస్తున్న కొందరు అయితే రాత్రి వేళల్లో దెయ్యం అరుపులు వినిపిస్తున్నాయని, దెయ్యం తిరుగుతున్న ఆనవాళ్లు తమకు కనిపించాయని ధీమాగా చెబుతున్నారు..

## తూర్పు ఫ్యాన్‌లో పదనిసలు

**రాజమండ్రి :** మ్మడి తూర్పుగోదావరి జిల్లాలో వైసీపీకి చాలా పట్టుంది అంటుంటారు. నాయకత్వపరంగా కూడా ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో బలమైన నాయకులు ఉండడం, సీనియర్లు ఉండడం కూడా కలిసొచ్చే అంశం. అయితే ఈ బలమైన నాయకుల్లో ఇప్పుడు సఖ్యత కొరవడి పార్టీ కార్యక్రమాల్లోనే ఒకరిపై ఒకరు విమర్శలు చేసుకునే పరిస్థితికి వచ్చారట. రాజమండ్రి నుంచి అమలాపురం వరకు ఇదే వరుస అంటున్నారు పరిశీలకులు. పైకి ఒకే వేదికపై కలిసికట్టుగా కూర్చున్నప్పటికీ ఒకరిని చూస్తే మరొకరికి విపరీతమైన చిరాకు కలుగుతోందని అంటున్నారు. ఆ కొద్ది సమయం ఓపిక పడుతున్నారట. ఇలా పార్టీలో ముఖ్య నాయకత్వం నుంచి ద్వితీయ శ్రేణి నాయకత్వం వరకు ఇదే తంతు అంటూ పార్టీలోనే అసహనం వ్యక్తం చేస్తున్నారు కొందరు. ఇలా అయితే ఎలా? పార్టీలోనే సఖ్యత లేదు. ఇక వచ్చే ఎన్నికల్లో ఎలా నెగ్గుకురాగలుగుతాం.? అంటూ అనుమానాలు వ్యక్తం చేస్తున్నారట..ఒకప్పటి కాంగ్రెస్ పార్టీలో రాజమండ్రి అనగానే వెంటనే గుర్తుకు వచ్చేది జక్కంపూడి రామ్మోహనరావు ఫ్యామిలీనే. వైఎస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో ఆయనకు అంతటి ప్రాధాన్యతనిచ్చారు. ఆయన మరణానంతరం ఆయన సతీమణి జక్కంపూడి విజయలక్ష్మి, కుమారుడు రాజా ప్రత్యక్ష రాజకీయాల్లో చురుకైన పాత్ర పోషించారు. ఆ తరువాత వైసీపీలో వచ్చిన జక్కంపూడి కుటుంబం జగన్‌కు అత్యంత సన్నిహితులుగా మారారు. ఈ క్రమంలోనే 2019 ఎన్నికల్లో వైసీపీలోకి ఒక్కసారిగా ఎంట్రీ ఇచ్చిన మార్గాని భరత్ పార్టీలోకి వచ్చిందే తడవుగా రాజమండ్రి ఎంపీ సీటు దక్కించుకున్నారు. వైసీపీ గాలిలో ఎంపీగా గెలవడం జరిగిపోయింది. రాజకీయ సమీకరణాలతో జక్కంపూడి రాజాను రాజమండ్రి పక్కనే ఉన్నటువంటి రాజానగరం నియోజకవర్గానికి పంపించారు. రాజమండ్రి అర్బన్, రాజమండ్రి రూరల్ స్థానాలు టీడీపీ కైవసం చేసుకోవడంతో ఎంపీగా గెలిచిన మార్గాని భరత్‌కు కలిసొచ్చింది.రాజమండ్రిలో అధికార పార్టీ తరపున ఒక్క ఎంపీ భరత్ ఉండడంతో తిరుగులేని పరిస్థితి తలెత్తింది. దీంతో ఒకప్పుడు రాజమండ్రి పరిసర ప్రాంతాల్లో తన అనుచరులకు అన్యాయం జరుగుతుందంటూ జక్కంపూడి రాజా, అతని సోదరుడు గణేష్ ఆరోపించడం, భరత్, జక్కంపూడి ఫ్యామిలీ మధ్య పూడ్చలేని అగాధం ఏర్పడింది. ఈ క్రమంలోనే ఒకరిపై ఒకరు ప్రెస్‌మీట్‌లు పెట్టుకుని మరీ ఆరోపణలు చేసుకున్నారు. ఎన్నికలకు ముందు రాజమండ్రి అర్బన్ నియోజకవర్గం భరత్‌కు అప్పగించడంతో ఈ వివాదం మరింత ముదిరింది. ఎన్నికల తరువాత కూడా ఒకే పార్టీలో ఉన్నా మార్గాని భరత్, జక్కంపూడి రాజా సోదరుల మధ్య మాటల యుద్ధం జరుగుతూనే ఉంది. మార్గాని భరత్‌పై జక్కంపూడి రాజా, అతని సోదరుడు గణేష్ పలు ఆరోపణలు చేయడం, అదే సమయంలో భరత్ కూడా జక్కంపూడి సోదరులపై ప్రత్యారోపణలు చేయడం జరుగుతోంది.

## మనదేశానికి బలమైన ఆర్థిక వనరు జనాభానే..

-మొదటిపేజీ తరువాయి

గతంలో ఇద్దరు పిల్లల కంటే.. ఎక్కువ మంది ఉంటే స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేయడానికి వీలు లేదనే చట్టం తెచ్చానని గుర్తుచేశారు. ఈరోజు తానే జనాభా పెరుగుదలను సమర్థిస్తున్నానని వ్యాఖ్యానించారు. ఒకప్పుడు జనాభా ఎక్కువ ఉన్న దేశాలను చులకనగా చూసేవారని చెప్పుకొచ్చారు సీఎం చంద్రబాబు. ఇప్పుడు ఏ దేశంలో జనం ఉంటే వారికే ఎక్కువ గౌరవం దక్కుతోందని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. ప్రపంచంలో ఎక్కువ జనాభా ఉన్న దేశం భారతదేశమని.. మన దేశంలో సుమారు 143 కోట్లమంది ఉండగా.. చైనా జనాభా 130 కోట్లని తెలిపారు. ప్రపంచంలో పాపులేషన్ పడిపోతోందని పేర్కొన్నారు. అమెరికాలో ఫెర్టిలిటీ(సంతానోత్పత్తి) రేటు 1.62 మాత్రమేనని.. 2.1 ఫెర్టిలిటీ రేటు ఉంటే రీప్లేస్‌మెంట్ ఉంటుందన్నారు. లేనిపక్షంలో రోజురోజుకూ జనాభా తగ్గిపోతుందని తెలిపారు. మన దేశంలో బిహార్ 3.0, మేఘాలయ 2.9, వంటి రాష్ట్రాల్లో ఎక్కువ ఫెర్టిలిటీ రేటు ఉందని తెలిపారు. అలాగే ఏపీలో అది 1.7కి చేరుకుందని సీఎం చంద్రబాబు వెల్లడించారు.

**లోక్‌సభ సీట్లు పెరుగుతాయి..**

'రాబోయే రోజుల్లో లోక్‌సభ సీట్లు పెరుగుతాయి. దక్షిణాదిలో జనాభా పెరగకపోవడంతో లోక్‌సభ సీట్లు తగ్గుతాయని అంటున్నారు. జనాభా నియంత్రణ చేయాలంటే అమ్మాయిలు చదువుకోవాలి. ఆర్థిక స్థితిగతులు పెంచే ప్రయత్నం మా ప్రభుత్వం చేస్తోంది. మనిషిని రీప్లేస్ చేసేది భవిష్యత్తులో కూడా ఏదీ రాదు. ఉమ్మడి రాష్ట్రంలో సీఎం అయ్యాక తనకు చాలా సమస్యలు ఉన్నాయి. జీతాలు కూడా ఇవ్వలేని పరిస్థితి నాది. మూడు నెలలకు ఒకసారి జీతాలు ఇచ్చేవాళ్లం. అప్పట్లో పీపీపీ మోడల్‌లో ఎన్నో ఏర్పాటు చేశాం. 17శాతం హైదరాబాద్ ఆదాయానికి ఎయిర్‌పోర్టు కారణం. అప్పట్లో వరుసగా నాకు అవకాశం ఇచ్చారు. అందుకే హైదరాబాద్ అభివృద్ధి చేయగలిగాం. ఏపీలో రెండోసారి జగన్ అధికారంలోకి వచ్చి.. ఉంటే ఎలా ఉండేదో ఆలోచించండి. ఎక్కువ మంది పిల్లలు ఉన్న దేశాల్లో ప్రోత్సాహకాలు. ఫ్రాన్స్‌లో చైల్డ్ అలవెన్స్ కింద ప్రత్యేక ప్యాకేజీలు. హంగేరీలో పెద్ద కుటుంబాలకు కార్ల బహుమతులు. చైనాలో ఇద్దరు పిల్లలు ఉంటే రూ.12 లక్షల ఆర్థిక సాయం అందిస్తున్నారు. భారత జనాభాలో 50 శాతం మహిళలే.. వీరు ఇంటికే పరిమితమైతే ఆర్థికంగా పైకి రాలేం. ఆర్టీసీ కండక్టర్లుగా ఆడపిల్లలను ఎంపిక చేసింది నేనే. ఆర్టీసీ డ్రైవర్లుగా కూడా రావాలని కోరా. వచ్చేవి ఎలక్ట్రికల్ వెహికల్స్.. డ్రైవింగ్ చేయడం సులభం. ఒకప్పుడు జనాభా నియంత్రణ.. ఇప్పుడు జనాభా నిర్వహణ. ఉమ్మడి కుటుంబ వ్యవస్థ కోసం పాలసీలు తీసుకువస్తాం' అని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

## ఒక్క కూటమి ఎమ్మెల్యే అయినా రైతుల్ని పరామర్శించాడా?

-మొదటిపేజీ తరువాయి

వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. రైతుల కష్టాలను పట్టించుకోని కూటమి ప్రభుత్వం.. వాళ్లను పరామర్శించడానికి వెళ్తున్న వైఎస్ జగన్‌ను మాత్రం అడ్డుకునే ప్రయత్నాలు చేస్తోందని వైఎస్సార్‌సీపీ కృష్ణా జిల్లా అధ్యక్షుడు పేర్ని నాని మండిపడ్డారు. శుక్రవారం తాడేపల్లిలోని వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. కూటమి సర్కార్ రైతులను పట్టించుకోవడం లేదు. మామిడి, పొగాకు, మిర్చి రైతులకు గిట్టుబాటు ధర లేదు. రైతులు నిలదీస్తున్నా ఈ ప్రభుత్వానికి కనిపించడం లేదా?. దళారులు, మిల్లర్లు రైతులను దోచుకుంటుంటే మంత్రి ఏం చేస్తున్నారు?. మిర్చి రైతుల కోసం కేంద్రంతో ఒక్కసారైన మాట్లాడారా?. ఒక్క ఎమ్మెల్యే అయినా రైతుల్ని పరామర్శించారా?. జగన్ వెళ్తుతే మాత్రం అడ్డుకుంటున్నారు.. .. వైస్ జగన్ పరామర్శకు వెళ్తే అడ్డంకులు సృష్టిస్తారా?. పొగాకు రైతులతో మాట్లాడడానికి వెళ్తే రాళ్లతో దాడి చేయిస్తారా?. బంగారుపాళ్యం మార్కెట్‌కు 100 మీటర్ల దూరంలో హెలీప్యాడ్‌కు పర్మిషన్ ఇచ్చారా?. ఎల్లో మీడియాలో వైఎస్ జగన్‌పై విషం చిమ్మడమే పనిగా పెట్టుకున్నారు. కొంతమందికి కూలీ ఇచ్చి జగన్‌ను తిట్టిస్తున్నారు.. మామిడి కొనుగోలు విషయంలో వ్యవసాయ శాఖ మంత్రి, అధికారులు తలో మాట చెబుతున్నారు. ఏది నిజం? అసలు మామిడి కొనుగోళ్లకు సంబంధించిన రూ. 260 కోట్లకు జీవో వచ్చిందా?. రైతులను చంద్రబాబు ప్రభుత్వం దగా చేసింది అని పేర్ని నాని కూటమి సర్కార్‌పై మండిపడ్డారు.

## జగన్ రోడ్డు మీదకొస్తే తలకాయలు.. మామిడికాయలు పగలాల్సిందే

-మొదటిపేజీ తరువాయి

నివ్వరు పోయే విధంగా ఉందన్నారు. రాష్ట్రానికి పెట్టుబడులు రాకుండా మెయిల్స్ చేసిన ఉదయ భాస్కర్‌పై కేసులు పెట్టి తీరతామని స్పష్టం చేశారు. ఉదయ భాస్కర్ దాదాపు 200 తప్పుడు మెయిల్స్ పెట్టారని మండిపడ్డారు. బంగారుపాళ్యంలో ట్రాక్టర్ లాక్కొచ్చి మరీ వైసీపీ చేసిన ట్రిక్స్ అన్నీ డ్రోన్ కెమెరాల్లో బయటపడ్డాయన్నారు. బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి వెటకారం తగ్గించుకుంటే మంచిదని హితవుపలికారు. బుగ్గన నోటికి వచ్చినట్లు పార్టీలో అస్తిత్వం కోసం మాట్లాడుతున్నారని.. ఇప్పటికైనా బుర్రకథలు ఆపాలన్నారు. దోమల మీద యుద్ధం, గాల్లో యుద్ధం మీరు చేశారని... అందుకే ప్రజలు కాల్చివాత పెట్టారని ఎద్దేవా చేశారు. దొంగ ఈ-మెయిల్స్ పంపిన వారిపై కేసు పెడతామని స్పష్టం చేశారు. జగన్ రోడ్డు మీదకు వస్తే ఆయన కారు కింద తలకాయలు కానీ.. మామిడికాయలు కానీ పగలాల్సిందే అంటూ దుయ్యబట్టారు. చిత్తూరులో మామిడికాయలు కొనొద్దని ఫ్యాక్టరీలకు చెప్పారని.. ట్రాక్టర్ల నుంచి బలవంతంగా మామిడికాయలు కింద పారబోశారని... చివరికి డ్రోన్ కెమెరాలో దొరికి పోయారని విమర్శించారు. పెట్టుబడులు పెట్టవద్దని చెప్పారని మండిపడ్డారు. మెయిల్స్ పెట్టి రాష్ట్ర ప్రభుత్వం పరువు తీసే విధంగా చేసిన వారిపై కేసులు నమోదు చేస్తామని మంత్రి పయ్యావుల కేశవ్ వెల్లడించారు. కాగా.. సుపారిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో మంత్రి పయ్యావులతో పాటు రాయదుర్గం ఎమ్మెల్యే కాల్వ శ్రీనివాసులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇంటింటికి తిరుగుతూ గడిచిన సంవత్సర కాలంగా కూటమి ప్రభుత్వం ఏం చేసిందో ప్రజలకు మంత్రి, ఎమ్మెల్యే తెలియజేశారు

## వెంటిలేటర్‌పై ఉన్న ఆర్థిక వ్యవస్థను ఐసీయూలోకి తీసుకొచ్చాం

పాలకొల్లు: వెంటిలేటర్‌పై ఉన్న రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను ఐసీయూలోకి తీసుకొచ్చామని ఏపీ మంత్రి నిమ్మల రామానాయుడు అన్నారు. పశ్చిమగోదావరి జిల్లా పాలకొల్లులో నిర్వహించిన 'సుపరిపాలనలో తొలి అడుగు' కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. వైకాపా ప్రభుత్వ హయాంలో వ్యవసాయశాఖను నిర్వీర్యం చేశారని విమర్శించారు. కష్టపడి పండించిన పంట విలువ జగన్‌కు ఏం తెలుసు?అని ప్రశ్నించారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగా లేకున్నా సూపర్ సిక్స్ హామీలు నెరవేరుస్తున్నామన్నారు.

## సోషల్ మీడియాలో తప్పుడు పోస్టులపై హోంమంత్రి అనిత వార్నింగ్

**అనకాపల్లి జిల్లా:** సోషల్ మీడియాలో అభ్యంతరకర, తప్పుడు పోస్టులు పెడితే, చట్టపరంగా చర్యలు తీసుకుంటున్నామని ఆంధ్రప్రదేశ్ హోంమంత్రి వంగలపూడి అనిత స్పష్టం చేశారు. పిల్లలు సామాజిక మాధ్యమాలపై అప్రమత్తంగా ఉండాలని సూచించారు. పిల్లల నడవడికపై తల్లిదండ్రులు శ్రద్ధ వహించాలని కోరారు. ఆడ, మగ అని తేడా ఉండకూడదని.. తల్లిదండ్రులు ఇద్దరిని సమానంగా చూడాలని సూచించారు హోంమంత్రి అనిత. తాను ఒకప్పుడు టీచర్‌ని అని చెప్పడానికి గర్వంగా ఉంటుందని హోంమంత్రి అనిత ఉద్ఘాటించారు. మా నాన్న నాకు ఇచ్చిన ఆస్తి చదువు అని చెప్పుకొచ్చారు. ఇవాళ(జులై11, శుక్రవారం) నక్కపల్లి ప్రభుత్వ డిగ్రీ కాలేజ్‌లో తల్లిదండ్రుల, ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హోం మంత్రి అనిత హాజరయ్యారు. ఈ సమావేశంలో తల్లిదండ్రులు, విద్యార్థులు భారీగా పాల్గొన్నారు. పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను హోం మంత్రి అనిత సన్మానించారు. విద్యార్థులు, తల్లిదండ్రులతో కలిసి సహపంక్తి భోజనం చేశారు. ఈ సందర్భంగా హోం మంత్రి అనిత ప్రసంగించారు. కనిపించే దేవత అమ్మ.. అమ్మను ప్రతీ ఒక్కరూ గౌరవించాలని సూచించారు. విద్యను మించిన ఆస్తి లేదని ఉద్ఘాటించారు. తమ ప్రభుత్వంలో తల్లిదండ్రులు చాలా సంతోషంగా ఉన్నారని చెప్పుకొచ్చారు.

# మహిళల భద్రత మాధ్యేయం





శ్రీకాకుళం సబ్ డివిజన్ డి.ఎస్.పి . సి.హెచ్ .వివేకానంద


**బూర్జ :జూలై 11 (ప్రజా జ్యోతి)** మండలంలోని ఒపివాడ వెంకంపేట గ్రామంలో ఆదర్శ పాఠశాల నందు శ్రీకాకుళం సబ్ డివిజన్ డి.ఎస్.పి సి.హెచ్ వివేకానంద ఆధ్వర్యంలో బూర్జ సబ్ ఇన్స్పెక్టర్ ఎం .ప్రవళిక విద్యార్థులకు నారీ శక్తి అను కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి డి.ఎస్.పి వివేకానంద మాట్లాడుతూ చదువు పట్ల శ్రద్ధ, క్రమశిక్షణ, మహిళలకు సంబంధించిన చట్టాలు, అత్యవసర పరిస్థితుల్లో ఫోన్లో ఎవరిని సంప్రదించాలి, బాల్య వివాహాల పైన క్లుప్తంగా వివరించారు. అదేవిధంగా విద్యార్థులు చదువుకునే సమయంలో ఉండవలసిన పోటీ తత్వం గురించి వివరించారు. సైబర్ క్రైమ్ జరిగినట్లయితే1930 డయల్ చేయాలని, బాల్యవివాహాలను అరికట్టుకు1098 డయల్ చేయవలెనని, అత్యవసర పరిస్థితులలో పోలీస్ సహాయం కొరకు 112 కు డయల్ చేయవలెనని తెలిపారు. విద్యార్థుల్లో ఉన్న అనేక సందేహాలను తీర్చి వారికి బంగారు భవిష్యత్తు గురించి చాలా చక్కగా చెప్పినటువంటి డి.ఎస్.పి వివేకానంద గారికి ప్రత్యేక ధన్యవాదాలు అని ప్రిన్సిపాల్ బి శ్రీనివాసరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# పట్టపగలు నడిరోడ్డుపై వైసిపి నేత దారుణ హత్య

కొయ్యరాళ్ళ జంక్షన్ వద్ద చోటు చేసుకున్న ఘటన కత్తులతో వెంటాడి ,వేటాడి దారుణంగా
చంపిన దుండగులు దారికాసి మారణాయుధాలతో నరికివేతరక్తపు మడుగులో
గోపి మృతదేహంకన్నీరు మున్నీరు అవుతున్న కుటుంబ సభ్యులు
ఘటనా స్థలానికి చేరుకుని దర్యాప్తు చేపడుతున్న జిల్లా ఎస్పీ ,
డిఎస్పీ , జి.ఆర్ పురం సి. ఐ ,ఆమదాలవలస సి. ఐ









**ఎచ్చెర్ల , ప్రజా జ్యోతి న్యూస్ :** శ్రీకాకుళం ఎచ్చెర్ల మండల పరిషత్ అధ్యక్షుడు మొదలవలస చిరంజీవి ప్రధాన అనుచరుడు ఫరీదు పేటకు చెందిన గోపి (46) శుక్రవారం మధ్యాహ్నం దారుణ హత్యకు గురయ్యాడు. జాతీయ రహదారి నుండి కొయ్యారాళ్ళ జంక్షన్ మీదుగా ద్విచక్ర వాహనంపై వెళు న్న గోపి పై గుర్తు తెలియని వ్యక్తులు దాడి చేసి హతమార్చారు. మారణ ఆయుధాలతో అన్యాయంగా నరికి చంపారు.రక్తపు మడుగులో ఉన్న గోపి మృతదేహాన్ని ప్రధాన రహదారి పైనే వదిలేసి పరారయ్యారు. దీంతో ఒక్కసారిగా ఫరీదు పేటలో విషాదఛాయలు అలముకున్నాయి. తీవ్ర గాయాలతో రక్తపు మడుగులో ఉన్న గోపి మృతి దేహాన్ని చూసి కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరు అవుతున్నారు. చిరంజీవి అనుచరుడిగా ఉన్న సత్తారు గోపి వైకాపా గ్రామ రాజకీయాల్లో క్రియాశీలకంగా వ్యవహరించారు. ఈయన సతీమణి సుగుణ . ఆమె ప్రస్తుతం ఉప సర్పంచ్ గా విధులు నిర్వహిస్తున్నారు. వీరికి ఒక బాబు,ఒక పాప . గోపి విద్యా కమిటీ ఛైర్మెన్ గా కూడా వ్యవహరించారు. రియల్ ఎస్టేట్ వ్యాపారం కూడా చేసేవారు.ఈ దారుణ హత్య ఫరీదు పేటతో పాటు శ్రీకాకుళం జిల్లాలో కూడా కలకలం రేపింది. దీంతో గోపి కుటుంబ సభ్యులు హత్య కు పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలని రోడ్డు మీద బైఠాయించారు. గోపి హత్యను నిరసిస్తూనినాదాలు చేశారు. ఇంతటి దారుణ హత్య గురించి తెలుసుకున్న పోలీసులు వెంటనే ఘటనా స్థలానికి చేరుకున్నారు. జిల్లా ఎస్పీ మహేశ్వర రెడ్డి , డి.ఎస్పీ వివేకానంద , జె.ఆర్ పురం సి. ఐ అవతారం,ఆమదాలవలస సి. ఐ సత్యన్నారాయణ ఘటనా స్థలం వద్ద పరిశీలించారు. కుటుంబ సభ్యులతో మాట్లాడి , అన్ని విధాలుగా దర్యాప్తు చెప్పట్టి నిందితులను పట్టుకుంటామని చెప్పారు. కేసు నమోదు చేసిన సి. ఐ అవతారం . గ్రామంలో పోలీస్ పికెటింగ్ ఏర్పాటు చేశారు.

# క్షయ వ్యాధి పట్ల అప్రమత్తంగా ఉండాలి.

**పోడూరు / ఆచంట.జులై 11,ప్రజాజ్యోతి న్యూస్(రిపోర్టర్ కేకే ఆర్ వెంకట్ ).** క్షయ వ్యాధి పట్ల ప్రజల అప్రమత్తంగా ఉండాలని జిల్లా క్షయ వ్యాధి అధికారి డాక్టర్ కే రవికుమార్ అన్నారు. టిబి ముక్తి భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం కొడమంచిలి గ్రామంలో టీవీ రోగులకు వైద్య సిబ్బంది పౌష్టికాహారం అందజేశారు. ఈ సందర్భంగా టీబీ రోగులను దత్తత తీసుకుని నిక్షయ్ మిత్ర లు గా చేరాలని వల్లూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి కే హైందవి పిలుపునిచ్చారు. అనంతరం ఆమె మాట్లాడుతూ రోగనిరోధక వ్యవస్థ బలహీనంగా ఉన్న పిల్లలు మరియు వృద్ధులకు టీబి వచ్చే అవకాశం ఎక్కువగా ఉంటుందన్నారు. పౌష్టికాహార లోపము మరియు సిలికోసిస్ ఉన్న వారిలోనూ ఈ వ్యాధి సోకుతుంది అన్నారు. ముఖ్యంగా పొగాకు ఎక్కువగా వాడటం వల్ల టిబి వ్యాధి బారిన పడతారని అన్నారు. ఈ వ్యాది ఉన్న వారు కనీసం 6 నుంచి 9 నెలల పాటు వైద్యుల సమక్షంలో క్రమం తప్పకుండా మందులు తీసుకోవాలన్నారు. ఈ వ్యాధి ప్రధానంగా ఊపిరితిత్తులపై ప్రభావం చూపిస్తుంది కానీ మెదడు మూత్రపిండాలు, వెన్నుముక వంటి శరీరంలోని ఇతర భాగాలపై కూడా ఇది ప్రభావం చూపుతుంది అన్నారు. క్రియాశీల పలమనరీ ఇన్ఫెక్షన్ ఉన్న వ్యక్తులే టీబీ వ్యాధికి మూలమన్నారు. ఈ కార్యక్రమం లో కోడమంచిలి 2 ఎం ఎల్ హెచ్ పి కాలి రాసి ఒక పేషెంట్ ని దత్త తీసుకుని పౌష్టికాహారం కీట్ అందజేశారు. ఈ కార్యక్రమం లో టీబీ సూపర్వైజర్ దుర్గా ప్రసాద్ , మోహన్, ఏఎన్ఎం ధారం పుష్పరాజ్యం ఆశా వర్కర్లు మరియు సిబ్బంది పాల్గొన్నారు .



# విశాఖపట్నంలోని కలెక్టరేట్ ఆఫీస్ నందు ఎమ్మెల్యే,

రాష్ట్ర పియుసి కమిటీ చైర్మన్ కూన రవికుమార్
పియుసి కమిటీ సభ్యులు,వివిధ విభాగాలకు
చెందిన అధికారులతో రివ్యూ సమావేశం



**ఆమదాలవలస ,ప్రజా జ్యోతి న్యూస్ :** ప్రభుత్వ రంగ సంస్థ లపై ఏర్పాటైన ఏపి లెజిస్లేచర్ కమిటీ విశాఖ పట్నంలో పర్యటించింది. కమిటీ చైర్మన్ ,ఆమదాలవలస శాసన సభ్యులు అయినటువంటి ఎమ్మెల్యే కూన రవికుమార్ అధ్యక్షతన విశాఖపట్నం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఈ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో వి.ఎం.ఆర్ డి. ఏ,ఏపి. ఐ. ఐ.సి,ఏపి టూరిజం , ఏపి మెడ్ టెక్, జోన్ ఎల్. టి.డి , శ్రీకాకుళం స్మార్ట్ సిటీ కార్పొరేషన్ లిమిటెడ్, గ్రేటర్ విశాఖ స్మార్ట్ సిటీ లిమిటెడ్ తదితర శాఖ లు పాల్గొన్నాయి. ఈ సందర్భంగా వివిధ శాఖల యొక్క యాన్యువల్ రిపోర్ట్స్, సంస్థల యొక్క ఆక్టివిటీస్ , జనరల్ వర్కింగ్ అను పలు అంశాలపై రివ్యూ సమావేశం నిర్వహించారు.

## అనారోగ్యంతో బాధపడుతున్న మక్కా సాయిబాబు

నాయుడిని పరామర్శించిన బి.జేపీ మండల పార్టీ అధ్యక్షులు పైల విష్ణుమూర్తి



**జి సిగడాం, ప్రజా జ్యోతి న్యూస్ :** జి సిగడం మండలం పెంట గ్రామం లో ఇటీవల అనారోగ్యంతో ఉన్న రాష్ట్ర తూర్పు కాపు వర్కింగ్ ప్రెసిడెంట్ మక్కా సాయిబాబు నాయుడును బి. జె. పి..మండల పార్టీ అధ్యక్షులు పైల విష్ణు మూర్తి పరామర్శించారు. ప్రస్తుత ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. త్వరగా కోలుకోవాలని ఆశాభావం వ్యక్తం చేశారు. పరామర్శించిన వారిలో తెలుగు దేశం పార్టీ సీనియర్ నాయకులు బలగ వెంకటనాయుడు ,రాష్ట్ర విద్యార్థి సంఘ అధ్యక్షులు సుంకరి రమణ మూర్తి ,మెట్టవలస సర్పంచ్ కమూదుల సీతారాం,.%ఎజ్ౖ%% బె వర. జగన్ ,ఉత్తమ రైతు అవార్డు గ్రీహత పి. గౌరీశ్వరావు ,ఉత్తమ యూవజన అవార్డు గ్రహిత పెంకి చైతన్య , ప్రముఖ్ పారి శ్రామిక వేత్త కొత్త. సాయి కుమార్ , జనసేన నాయకులు తాండ్రోతు శివ తదితర లు ఉన్నారు

## అసంపూర్తిగా ఉన్న గృహ నిర్మాణాలను పూర్తి చేయండి లేనియెడల మంజూరు చేసిన పట్టా రద్దు



**తాళ్లపూడి ,జూలై 11, ప్రజా జ్యోతి న్యూస్** తాళ్లపూడి మండలంలో నిరుపేదలకు పి ఎం ఎ వై యు1.0 పథకంలో భాగంగా అర్హులైన వారికి ఇంటిస్థలా లను ప్రభుత్వం అందజేసింది. అనంతరం ఇంటి నిర్మాణానికి కావలసిన సిమెంటు, ఇనుము తదితర సామాగ్రి, మరియు కొంత నగదు ను లబ్దిదారులకు జమచేశారు. కొంతమంది లబ్ధిదారులు గృహ నిర్మాణాలు పూర్తిచేసుకున్నారు.కొంతమంది లబ్ధిదారులు ఇళ్లనిర్మాణాలు అసంపూర్తిగా నిలిపివేశారు అసంపూర్ణంగా మిగిలిన గృహ నిర్మాణాలు వారం పది రోజులు వ్యవధిలో పునఃప్రారంభించాలని లేనియెడల అటువంటి లబ్ధిదారులకు గృహఅవశ్యకత లేనట్లుగా గుర్తించి ఇంటి మంజూరుని రద్దు చేసి అసలు మరియు వడ్డీ వసూలు చేయుటకు వీరిపై రెవెన్యూ రికవరీ చట్ట ప్రకారం చర్య తీసుకొనబడునని ప్రస్తుతం అటువంటి వారి కి నోటీసులు కూడా అందజేసినట్లు సమాచారం

## పెత్తందారులకు వ్యతిరేకంగా పోరాటం చేయాలి



**(ప్రజా జ్యోతి రిపోర్టర్) జులై 11** కర్నూలు జిల్లా వెల్దుర్తి మండలం నరసాపురం గ్రామ శాఖ సమావేశం నిర్వహించడం జరిగింది. సమావేశానికి వెల్దుర్తి సిపిఐ మండల కార్యదర్శి టి కృష్ణ. మాట్లాడుతూ గ్రామాలలో పెత్తందారులకు వ్యతిరేకంగా భూమిలేని నిరుపేదలకు భూ పోరాటం చేయాలని గ్రామాలలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని గ్రామ గ్రామాన సిపిఐ పార్టీని ఏర్పాటు చేసుకొని ప్రజల సమస్యల కోసం నిరంతరం పోరాటం చేయాలని గ్రామాలలో మూడు సెంట్లు పట్టణాలలో రెండు సెంట్లు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు పత్తికొండ నియోజకవర్గం మహాసభలకు తరలిరావాలని వారు పిలుపునిచ్చారు అనంతరం గ్రామ శాఖ కమిటీ ఎన్నిక అధ్యక్ష కార్యదర్శులు గిరి.సాంబశివుడు . ఆంజనేయులు. బోయన పల్లె వెంకటేశ్వర్లు ఈ కార్యక్రమంలో సిపిఐ మండల నాయకులు చిన్నమాదులు శివ తదితరులు పాల్గొన్నారు

## వెల్దుర్తి ప్రభుత్వ ఆసుపత్రికి తండ్రి జ్ఞాపకార్ధ బహుమతి



**( ప్రజా జ్యోతి రిపోర్టర్ ) జూలై 11** వెల్దుర్తి పట్టణానికి చెందిన షేక్ మహబూబ్ అలీ లాల్ (సాఫ్టేర్) తన తండ్రి పిఎస్ .లాలుబాషా ( ఏపీఎస్ఆర్టీసీ కండక్టర్) జ్ఞాపకార్థం వెల్దుర్తి సి హె చ్ సి గవర్నమెంట్ వైద్యశాలకు 40 వేల రూపాయలు విలువ గల ఐసీయూ బీఈడీ సెట్ వీల్ చైర్ సెక్షన్ మిషన్ ను శుక్రవారం నాడు విరాళంగా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్. బాలచంద్రారెడ్డి గారికి అందించారు. డాక్టర్స్ అలీని అభినందించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్స్ రంగస్వామి, సాహిత్య, మిత్రుడు మోహన్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## బుద్ధ అంబేద్కర్ తెలుగు నాటక ప్రదర్శనం



**(ప్రజా జ్యోతి రిపోర్టర్ ) కర్నూల్ జూలై 11.** ది బుద్దిస్ట్ సొసైటీ ఆఫ్ ఇండియా కర్నూలు జిల్లా శాఖ వారి ఆధ్వర్యంలో జూలై 16వ తేదీ సాయంత్రం 6 గంటలకు సి క్యాంపు లో ఉన్న టీజీవి కళాక్షేత్రం (లలిత కళా సమితి) నందు జరగబోవు బుద్ధునితో నా ప్రయాణం అనే బుద్ధ అంబేద్కర్ తెలుగు నాటక ప్రదర్శన కార్యక్రమానికి సంబంధించిన కరపత్రాన్ని ఈరోజు విడుదల చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న యస్సీ యస్టీ బీసీ మైనార్టీ మహిళా ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షురాలు నంది విజయలక్ష్మి మరియు జిల్లా అధ్యక్షురాలు పాలెం రాధా.

# స్మార్ట్ మీటర్లు, ట్రూ ఆఫ్ చార్జీలు రద్దు చేయాలి



**గుంతకల్లు జూలై 11 (ప్రజా జ్యోతి):** స్మార్ట్ మీటర్లు, ట్రూ ఆఫ్ చార్జీలు,సెకి ఒప్పందాలు రద్దు చేయాలని శుక్రవారం సిపిఎం పార్టీ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ఆర్టీసీ బస్టాండ్ హంపిరెడ్డి భవన్ ముందు క్యూ ఆర్ కోడ్ ద్వారా రాష్ట్ర ప్రభుత్వానికి ప్రజల వ్యతిరేకత తెలియజేశారు.ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బి.శ్రీనివాసులు మాట్లాడుతూ ప్రజలపై అధిక విద్యుత్ బారాలు మోపే విధంగా ప్రభుత్వాలు ప్రవేశ పెట్టిన స్మార్ట్ మీటర్లు,ట్రూ అప్ చార్జీలను రద్దు చేయాలని డిమాండ్ చేశారు.క్యూ ఆర్ కోడ్ ద్వారా ముఖ్య మంత్రికి, ప్రభుత్వం దృష్టికి ఈ ప్రజా సమస్యలను తీసుకెళ్లేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు ఫిర్యాదులు చేసేలా క్యూఆర్ కోడ్ పోస్టర్లను ప్రజలకు పంపిణీచేసి ప్రజలు ఫిర్యాదు చేసేలా అవగాహన కల్పిస్తూ. సెకి ఒప్పందాలను రద్దు చేయాలన్నారు.ప్రజలు తాము ఎదుర్కొంటున్న ఇబ్బందులు భారాలపై ప్రభుత్వానికి ఆర్జీ పెట్టాలని పిలుపునిచ్చారు. కూటమి ప్రభుత్వం అధికారం లోకి రాకముందు లోకేష్ స్మార్ట్ మీటర్లను పగలగొట్టండి విద్యుత్ ఛార్జీలు పెంచమని ఎన్నికల ముందు ఇచ్చిన హామీని తుంగలో తొక్కి స్మార్ట్ మీటర్లు బిగింపు వేగంగా రాష్ట్రంలో అనులు చేస్తున్నార ని తెలిపారు.ఈ స్మార్ట్ మీటర్లను. అపార్ట్మెంట్ లకు బిగించడానికి సిద్ధం చేస్తున్నార ని,రాబోవు కాలంలో ఇంటింటి వినియోగదారులకి,రైతులకు మోటార్లకు కూడా స్మార్ట్ మీటర్లు బిగిస్తారని తెలిపారు. దీని వల్ల ప్రజలపై విద్యుత్ భారం పెరుగుతుంద న్నారు. సెకిఒప్పందాలను రద్దు చేయాలని స్మార్ట్ మోటార్లను బిగింపు ఆపాలని, ట్రూ ఆఫ్ చార్జీలను రద్దు చేయాలని కోరుతూ సెల్ ఫోన్ లో క్యు ఆర్ కోడ్ ను క్లిక్ చేసి ప్రభుత్వా నికి మీ వ్యతిరేకతను తెలియ జేయాలని ప్రజలకు పిలుపు నిచ్చారు.ఈ కార్యక్రమంలో సిపిఎం పట్టణ కార్యదర్శి మారుతి ప్రసాద్ కార్యవర్గ సభ్యులు జగ్గిల్లి రమేష్,సాకే నాగరాజు,సురేంద్ర పట్టణ కమిటీ సభ్యులు షాష, రాము నాయక్, జాకీర్, జ్యోతి, ఉల్లిగప్ప, తిమ్మప్ప, భాష, వెంకీ, మల్లి తదితరులు పాల్గొన్నారు.

# వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమాన్ని పరిశీలిస్తున్న సహాయ సంచాలకులు.

సిది గ్రామంలో లంపి స్కిన్ (ముద్దపు చర్మ)



**పాతపట్నం జూలై 11,ప్రజా జ్యోతి న్యూస్..** ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ముద్దపు చర్మ (లంపి స్కిన్) వ్యాధి నిరోధక టీ కాల కార్యక్రమాన్ని పశుపోషకులు అందరూ ఉపయోగించుకోవాలని పాతపట్నం ప్రాంతీయ వైద్యశాల సహాయ సంచాలకులు డాక్టర్ మంచు కరుణాకర్ రావు పిలుపునిచ్చారు. మండలంలో సీది గ్రామంలో జరుగుతున్న టీకాల కార్యక్రమాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ లంపి స్కిన్ వ్యాధి వలన పశువులు శరీరంపై మచ్చలు మచ్చలుగా ఏర్పడి, తర్వాత అవి పెద్ద పెద్ద కురుపులుగా మారి పశువును తీవ్ర అనా రోగ్యానికి గురి చేస్తుందని చెప్పారు. దూడల్లో ఈ వ్యాధి వచ్చినట్లయితే వ్యాధి తీవ్రత వల్ల అవి చనిపోతుంటాయని చెప్పారు. ఈ ముద్దపు చర్మ వ్యాధి రాకుండా వ్యాధి నిరోధక టీకాలు కచ్చితంగా వేయించుకోవాలన్నారు పాతపట్నం మండలంలో 11,100 మెలియాపుట్టి మండలంలో 9300 టీకాలు లక్ష్యంగా నిర్ణయించినట్లు చెప్పారు .ఈ టీకాల కార్యక్రమం ఈనెల 11 వ తారీకు నుండి 31 వ తారీకు వరకు జరుగుతుందని, పశు వైద్య సిబ్బంది గ్రామాలకు వచ్చి ఈ వ్యాధి టీకాలు చేసేటప్పుడు తమ పశువులన్నిటికీ తప్పనిసరిగా పశుపోషకులు అందరూ వేయించుకోవాలని కోరారు. ఈ ముద్దపు చర్మవ్యాధి వల్ల పశువు బాగా అనారోగ్యానికి గురై పాలిచ్చే పశువుల్లో పాలు బాగా తగ్గి రైతు ఆర్థికంగా నష్టపోతాడని చెప్పారు. కనుక వ్యాధి రాకుండా టీకాలు తప్పనిసరి అని సూచించారు. ఈ కార్యక్రమంలో లైవ్ స్టాక్ అసిస్టెంట్ గుణాలమ్మ, గోపాలమిత్ర రామ్మోహన్ సిబ్బంది జగదీశ్వరరావు ,పాడి రైతులు నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# టిబి వ్యాధిపై అవగాహన కార్యక్రమం



**పాతపట్నం జూలై 11 ప్రజా జ్యోతి న్యూస్** టిబి వ్యాధిపై అవగాహన కార్యక్రమంలో భాగంగా పాతపట్నం టిబి యూనిట్ సూపర్వైజర్ పొట్నూరు చిరంజీవి చొర్లంగి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో ఎమ్. అవలింగి గ్రామం వద్ద టీబీ ముక్తాభారత్ అభియాన్ ఇంటెన్సిఫైడ్ కార్యక్రమం శుక్రవారం నాడు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టిబి వ్యాధిపై అవగాహన కల్పించి, వ్యధి నిర్మూలనకు తీసుకోవలసిన జాగ్రత్తలు, పాటించవలసిన నియమాలు వివరించారు. ఈ వ్యాధి కోసం ప్రభుత్వం తరఫున ఉచితంగా టెస్టులు, మందులు, పోషకాహారం కొరకు టీబీ ట్రీట్మెంట్ సమయంలో ఆరు నెలలు 6000 రూపాయలు అందిస్తారు. ఎక్కువగా పోషకాహార లోపం వల్ల టిబి పేషెంట్లు అవుతున్నారు స్వచ్ఛందంగా ప్రజలు వచ్చి పోషకాహారం అందించాలని కోరారు. టిబి పేషెంట్లు సరిగా మందులు వాడకపోతే ఆ పేషెంట్ ఎం.డీ.ఆర్ టిబి గా మారే అవకాశం ఉంది. ఫలితంగా గ్రామంలో టిబి పేషెంట్లు ఎక్కువ అవుతారు. అవలింగి గ్రామంలో ఎమ్ పి హెచ్ ఎస్ స్కూల్ ను సందర్శించి ఆవగాహనా కార్యక్రమం జరిపారు ఈ కార్యక్రమంలో స్కూల్ పిల్లలు ఉపాధ్యాయులతో పాటు సర్పంచ్ పాండరంకి పల్లవి, ఎస్ టి ఎల్ ఎస్ ఝాన్సీ రాణి, సి హెచ్ ఓ విశాలాక్షి, ఏఎన్ఎం శాంతికుమారి, 104 సిబ్బంది, గ్రామ ప్రజలు హాజరయ్యారు.

# పాతపట్నం క్యాంప్ కార్యాలయంలో గ్రీవెన్స్

## కార్యక్రమంలో పాల్గొన్న శాసనసభ్యులు మామిడి గోవిందరావు







**పాతపట్నం జూలై 11 ప్రజా జ్యోతి న్యూస్.** పాతపట్నం నియోజకవర్గం శాసనసభ్యులు మామిడి గోవిందరావు క్యాంప్ కార్యాలయంలో ప్రతి శుక్రవారం నాడు ప్రజల నుండి అర్జీలను స్వీకరించి వాటిని అధికారులతో పరిష్కార దిశగా కృషి చేస్తూ పని చేయాలని ఉపదేశిస్తూ,అధికారులు ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉండాలని అన్నారు. ప్రజలకు ఏ సమస్య వచ్చినా ప్రతి ఒక్కరికి నేను అందుబాటులో ఉంటాను. గత ప్రభుత్వం పాలనల్లో ప్రజా సమస్యలు గాలికి విడిచిపెట్టడంతో ప్రజా సమస్యలు ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంలో ఉన్నాయి అని కొనియాడారు. ప్రజా సమస్య వేదిక లో నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు...

## సిరిపురం తేజేశ్వరరావును సత్కరించిన జాతీయ బిసి సంక్షేమ సంఘం

రాష్ట్ర కార్యదర్శి పిల్లా కన్ననాయుడు..





**పాతపట్నం జూలై 11 ప్రజా జ్యోతి న్యూస్..** బిజెపి క్యాంపు కార్యాలయం పాతపట్నంలో శ్రీకాకుళం బిజెపి నూతన అధ్యక్షులుగా ఎన్నికైన సిరిపురం తేజేశ్వరరావును మర్యాదపూర్వకంగా కలసి దుస్సాలువతో సత్కరించిన జాతీయ బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి పిల్లా కన్ననాయుడు , ఈ కార్యక్రమంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘ జిల్లా అధ్యక్షులు కాటికుప్పల సురేషకుమార్ జాతీయ బీసీ సంక్షేమ సంఘ జిల్లా ప్రచార కార్యదర్శి కిల్లి కుమారస్వామి , ఆమదాలవలస టీడీపీ యూనిట్ ఇంచార్జ్ కడగల కృష్ణ ,పాతపట్నం బీజేపీ మండల అధ్యక్షులు పడాల షణ్ముఖరావు హిరమండలం బీజేపీ మండల అధ్యక్షులు రెల్ల ఢిల్లీశ్వరరావు బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి తిరుపతిరావు,, బీజేపీ నాయకులు పనుకు సూర్యనారాయణ ఉన్నారు

## పాలకొల్లులో నేడు వైస్సార్సీపీ నియోజకవర్గ స్థాయి సమావేశం.

**పాలకొల్లు. ప్రజాజ్యోతి. (కొట్టి రామం)జూలై 11.** పాలకొల్లు వైస్సార్సీపీ నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశం. ఈ నెల 12 శనివారం మధ్యాహ్నం 2 గంటలకు స్థానిక బస్టాండ్ రోడ్డు లోని లయన్స్ కమ్యూనిటీ హాలు నందు నియోజకవర్గం వైస్సార్సీపీ ఇన్ చార్జి గుడాల శ్రీహరి గోపాలరావు (గోపి) ఆధ్వర్యంలో జరుగుతుందని పాలకొల్లు వైస్సార్సీపీ కార్యాలయం ఒక ప్రకటనలో తెలిపింది. బాబు షూరిటి -మోసం గ్యారంటీ కార్యక్రమం పైన ఇతర అంశాల పైన ఈ సమావేశంలో చర్చించటం జరుగుతుందనని ఈ కార్యక్రమం లో జిల్లా నాయకులు, అసెంబ్లీ నియోజకవర్గంల ఇన్ చార్జి లు, పార్లమెంట్ ఇన్ చార్జి లు, ఎమ్మెల్సీలు, రాష్ట్ర నాయకులుపాల్గొంటారని ఆ ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సమావేశానికి పాలకొల్లు నియోజకవర్గం వైస్సార్సీపీ నాయకులు,పట్టణ, మండలం అధ్యక్షులు, ఎంపీపీలు, జడ్పీటీసీ లు, వార్డ్ ఇంచార్జ్ లు,సర్పంచ్ లు,ఎంపీటీసీ, గ్రామ అధ్యక్షులు పార్టీ అనుభంద విభాగాల అధ్యక్షులు, నాయకులు , కార్యకర్తలు మహిళా నాయకులు తప్పనిసరిగా హాజరు కావలసిందిగా ఆ ప్రకటనలో కోరారు.

## బారసాల మహొత్సవంలో పాల్గొని చిన్నారిని ఆశీర్వదించిన ఎమ్మెల్యే ఎంజీఆర్ ..



**పాతపట్నం జూలై 11 ప్రజా జ్యోతి న్యూస్** పాతపట్నం నియోజకవర్గం కేంద్రంలో దుర్గమ్మ కాలనీకి చెందిన ఉమాకాంత్ మహాపాత్రో సోదరుడు రమాకాంత్ మహా పాత్రో జ్యోతి మహాపాత్రోల కుమార్తె బారసాల మహొత్సవంలో పాల్గొని చిన్నారిని ఆశీర్వదించిన శాసనసభ్యులు మామిడి గోవిందరావు.

## యుద్ధప్రాతిపదికన డ్రైనేజీ పూడిక తొలగింపు పనులు కమిషనర్ పరిశీలన



**బాపట్ల జూలై 11 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** పట్టణ పరిధిలోని పలు వార్డుల్లో మునిసిపల్ కమిషనర్ జి. రఘునాథరెడ్డి శుక్రవారం విస్తృతంగా పర్యటించారు. సూర్యలంక రోడ్డులోని వివేక ఫాస్టర్ స్కూల్ సమీపంలో డ్రైనేజీ పూడిక తీత పనులను స్వయంగా పర్యవేక్షించారు. గత కొన్ని రోజులుగా డ్రైనేజీ నిండిపోయి దుర్వాసనతో ప్రజలు ఇబ్బంది పడుతున్న నేపథ్యంలో కమిషనర్ ఆదేశాలతో పూడికతీత పనులు పూర్తి చేయడం గమనార్హం. స్థానికులు ఆయనకు ధన్యవాదాలు తెలిపారు.అనంతరం కర్లపాలెం రోడ్‌లోని మార్కెట్ యార్డ్ ఎదురుగా ఉన్న పురపాలక స్థలాన్ని పరిశీలించిన కమిషనర్, పిచ్చి మొక్కలను జె.సి.బి ద్వారా తొలగించి స్థలాన్ని చదును చేయాలన్నారు. అలాగే, 3వ వార్డులోని రాజీవ్ గాంధీ కాలనీలోని -4 దత్తత కుటుంబం శ్రీమతి ముదిగండి సంధ్య ఇంటికి వెళ్లి, వారి కుటుంబ పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. పిల్లలతో ముచ్చటించి ట్యూషన్ అధ్యాపకుడిని కూడా కలిసి చదువు తీరును వివరంగా పరిశీలించారు.చివరిగా సూర్యలంక రోడ్డులోని అన్న క్యాంటీన్‌ను సందర్శించిన కమిషనర్, ఆహార నాణ్యతపై ప్రజల అభిప్రాయాలు స్వయంగా తెలుసుకున్నారు ఈ కార్యక్రమంలో సానిటరీ ఇన్స్పెక్టర్ సిహెచ్ కరుణ మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## బిజెపి జాతీయ కౌన్సిల్ మెంబర్ పైడి వేణుగోపాలను అభినందించిన బిజెపి నాయకుడు

దుక్క శ్రీకాంత్ రెడ్డి..



**పాతపట్నం జూలై 11 ప్రజా జ్యోతి న్యూస్** భారతీయ జనతా పార్టీ జాతీయ కౌన్సిల్ మెంబర్ గా పైడి వేణుగోపాల్ కి అవకాశం ఇచ్చిన సందర్భంగా ఆయన శుభాకాంక్షలు తెలుపుతూ..ఆయనతో పాటు భారతీయ జనతా పార్టీ సరుబుజ్జిలి నాయకులు వేల్పుల గోవిందరావు పాల్గొన్నారు..

# అభివృద్ధి, సంక్షేమానికి సమ ప్రాధాన్యం

సారవకోట మండల టీడీపీ అధ్యక్షులు కత్తి'రి

సారవకోట, జూలై 11 ప్రజా జ్యోతి న్యూస్..అభివృద్ధి, సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని సారవకోట మండల టీడీపీ అధ్యక్షులు కత్తిరి వెంకటరమణ అన్నారు. శుక్రవారం సారవకోట మండలం చీడిపూడి, లక్ష్మీపురం పంచాయతీలో నిర్వహించిన "సుపరిపాలనలో తొలి అడుగు" కార్యక్రమం'లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంక్షేమం అభివృద్ధిని సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగుతున్న ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని కోరారు. ఆర్థిక లోటు ఉన్నప్పటికీ ఎన్నికల్లో ఇచ్చిన హామీల్లో 80 శాతాన్ని మొదటి ఏడాదిలోనే అమలు చేసిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు దక్కుతుందన్నారు. 2019 ఎన్నికల్లో చదువుకునే పిల్లలందరికీ అమ్మ ఒడి ఇస్తామని చెప్పిన వైసీపీ ప్రభుత్వం 42 లక్షల మంది తల్లులకు మాత్రమే ఆ పథకాన్ని అమలు చేసి మోసం చేసిందని విమర్శించారు. తల్లికి వందనం కింద కూటమి ప్రభుత్వం 78 లక్షల మంది విద్యార్థులకు రూ.15 వేల చొప్పున అందించిందన్నారు.



ఎన్నికల్లో కూటమి ఇచ్చిన హామీలను నెరవే ర్చలేరంటూ వైసీపీ గోబెల్స్ ప్రచారం చేసిందని, ఇచ్చిన హామీలను అమలు చేయడం చూసి జగన్మోహన్రెడ్డి మైండ్ బ్లాంక్ అయిందన్నారు. ముందుగా పంచాయతీలోని ఇంటింటికి వెళ్లి సంక్షేమ పథకాలు సక్రమంగా అందుతున్నాయా లేదా అని అడిగి తెలుసుకున్నారు. సమస్యలు ఉన్నట్లయితే తమ దృష్టికి తెచ్చినట్లుయితే స్థానిక శాసనసభ్యులు బగ్గు రమణమూర్తి దృష్టిలో పెట్టి పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఇప్పటికే



చీడిపూడి గ్రామం లో అనేక అభివృద్ధి కార్యక్రమాలు స్థానిక టీడీపీ నాయకులు ఆధ్వర్యంలో పూర్తి చేయటం జరిగిందని గుర్తుచేశారు. ఈ కార్యక్రమం లో టీడీపీ నాయకులు భద్రి టీడీపీ కో-యూనిట్ ఇంచార్జి బలగ భాస్కరరావు,నిక్కు జనార్దన్, కింజరాపు రామారావు, థాంగుడు వెంకటరమణ,పి వేణుగోపాల్, యాళ్ల షణ్ముఖరావు, లక్ష్మీపురం సర్పంచ్ పి కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

# పశు వైద్య సిబ్బంది సమీక్షా సమావేశం..

ప్రసంగిస్తున్న టెక్కలి పశుసంవర్ధక శాఖ ఉపసంచాలకులు డాక్టర్ చందక నరసింహులు.

**పాతపట్నం జులై 11 ప్రజా జ్యోతి న్యూస్** విజన్ ప్రణాళిక ప్రకారము నిర్దేశించిన లక్ష్యాలన్నిటినీ తప్పనిసరిగా సాధించి ప్రతి సంవత్సరం ప్రగతి 15% పెరిగేలా చర్యలు తీసుకోవాలని పశువైద్య సిబ్బందిని ,టెక్కలి డివిజన్ పశు సంవర్ధక శాఖ ఉపసంచాలకులు డాక్టర్ చందక నరసింహులు ఆదేశించారు . ప్రాంతీయ పశు వైద్యశాల లో ఆయన పాతపట్నం మరియు మెలియాపుట్టి మండలాల సిబ్బందితో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధాన పనితీరు సూచికల్లో స్పష్టమైన అవగాహన ప్రతి ఒక్క సిబ్బందికి ఉండాలని తద్వారా విజన్ ప్లాన్ తయారు చేసుకుని అభివృద్ధి సాధించాలని కోరారు .పాలు, గుడ్లు, మాంసం మొదలైన వాటి ఉత్పత్తిలో ప్రతి సంవత్సరము నిర్దిష్టమైన



ప్రగతి సాధించి తీరాలన్నారు. పనితీరు సూచికలైన టీకాలు వేయుట, డి వార్మింగ్ మందులు ఇచ్చుట, ఆరోగ్య శిబిరాలు నిర్వహించుట, కృత్రిమ గర్భ ఉత్పత్తి చేయుట, సెక్స్ సార్ టెడ్ సే మన్ చేయుట, మినీ గోకులాలు నిర్మాణాలు చేపట్టుట,దూడలు పుట్టుక, పశుగ్రాస పెంపకం ,కిసాన్ క్రెడిట్ కార్డులు ఇప్పించుట మొదలైన విషయాల తో పాటు, మినీ డైరీలు ఏర్పాటు చేయుట కచ్చితంగా చేయాలన్నారు. ప్రతి



ఒక్క సిబ్బంది కూడా ప్రధాన పనితీరు సూచికలు సాధించుటలో తమ వంతు ప్రయత్నం చేసి ,పాడి రైతుకు అభివృద్ధి కలిగేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమీక్షలో సహాయ సంచాలకులు డాక్టర్ మంచు కరుణాకర్ రావు,పశు వైద్యాధికారులు డాక్టర్ బి శ్రీవాణి( సిది)డాక్టర్ పి అనిల్ (కోరసవాడ) మరియు పాతపట్నం మెలియాపుట్టి మండలాల పశువైద్య సిబ్బంది పాల్గొన్నారు

# ఏపీ సీఎం చంద్రబాబుతోనే పజల వద్దకు పాలన సాధ్యమవుతోంది

**జూలై 11 తిరుపతి జిల్లా ప్రతినిధి (ప్రజాజ్యోతి)** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుతోనే ప్రజలు వద్దకు పాలన సాధ్యమవుతోందని చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు, చిత్తూరు ఎమ్మెల్యే గురుజాల జగన్మోహన్ అన్నారు. సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా.., శుక్రవారం చిత్తూరు నియోజకవర్గం, చిత్తూరు 16 వార్డు, దుర్గా నగర్ కాలనీలోని రొశి నగర్ కాలనీలో ఇంటింటికి తెలుగుదేశం పార్టీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు, చిత్తూరు ఎమ్మెల్యే గురుజాల జగన్మోహన్ పాల్గొన్నారు. అంతకుముందు 16వ వార్డుకు చేరుకున్న ఎంపీ, ఎమ్మెల్యేలకు రొశి నగర్ కాలనీ కూటమి నాయకులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఎంపీ, ఎమ్మెల్యేలు ఆ ప్రాంతంలోని గడప గడప కెళ్ళి సుపరిపాలనలో తొలి అడుగుకు సంబంధించిన కరపత్రాలను పంచుతూ.., ప్రజా సంక్షేమం కోరి కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాల గురించి వివరిస్తూ.., వాటిని ఎలా సద్వినియోగం చేసుకోవాలో తెలియజేస్తూ.. ముందుకు సాగారు. అంతేకాకుండా స్థానికంగా నెలకొన్న సమస్యలను ప్రజలను అడిగి తెలుసుకుంటూ.., కొన్ని సమస్యలను అక్కడికక్కడే పరిష్కరిస్తూ.., మరి కొన్నింటిని తక్షణం పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. వృద్ధాప్య, వితంతువు, ఒంటరి మహిళలు, కిడ్నీ బాధితులు, ప్రత్యేక ప్రతిభావంతులకు సకాలంలో పింఛన్ ను అందజేస్తున్నారా లేదా.., కూటమి ప్రభుత్వం పాలన ఎలా ఉంది అంటూ ఆరా తీశారు. ఇందుకు ప్రజలు ,లబ్ధిదారులు సంతృప్తి వ్యక్తం చేశారు. తర్వాత చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ



ప్రసాదరావు, ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ మాట్లాడుతూ... మాది ప్రజా ప్రభుత్వమన్నారు. ఏడాది పాలనలో సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు చేరువ చేసి, వారి జీవితాలలో వెలుగులు నింపే ప్రయత్నం చేస్తున్నామన్నారు. ప్రజలు కూడా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పాలనాదక్షతను, ఇది మంచి ప్రభుత్వమని కొనియాడుతున్నారని ఎంపీ, ఎమ్మెల్యే తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ దొరబాబు, చూడా ఛైర్పర్సన్ కఠారి హేమలత, నగరపాలక సంస్థ కమిషనర్ నరసింహ ప్రసాద్, కార్పొరేటర్ అశోక్, 16 వార్డు టిడిపి ఇన్చార్జ్ చిట్టిబాబు , ప్రభుత్వ అధికారులు, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

# డిగ్రీ కళాశాలలో ఘనంగా ప్రపంచ జనాభా దినోత్సవం

**పొందూరు , ప్రజా జ్యోతి న్యూస్ :** పొందూరు మండల కేంద్రంలో స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ డాక్టర్ సి. హెచ్ మధుసూదన రావు ఆధ్వర్యంలో ప్రపంచ దినోత్సవం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ కార్యక్రమం ద్వారా జనాభా ఆవశ్యకత ,ప్రాముఖ్యత సమస్యలపై దృష్టిని కేంద్రీకరించవచ్చునని తెలిపారు. సహజవనరుల లభ్యత, మానవ వనరుల గుణాత్మక స్థాయి దేశ ఆర్థికాభివృద్ధిని సూచిస్తాయని పేర్కొన్నారు. ఆర్థిక అభివృద్ధి కేవలం భౌతికమైన సహజ వనరులపై కాకుండా మానవ వనరులపై కూడా ఆధార పడుతుందని సూచించారు. సహజవనరుల ను సమర్థవంతంగా ఉపయోగించి అధిక ఉపత్తిని ,దేశ ప్రగతిని పెంపొందించడం మానవ వనరుల సామర్థ్యం పైన ఆధార పడుతుందని తెలిపారు. మానవ వనరులు అంటే ముఖ్యంగా దేశం లోని జనాభా వారి విద్యా ప్రమాణాలు , ఆరోగ్యం , పౌష్టికాహార విధానాలు నిరుద్యోగం , పేదరికం , ఆర్థిక అసమానతల ఆదాయం పంపిణీ మొదలైన అంశాలు ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ ప్రిన్సిపాల్ వాసుదేవ రావు జంతు శాస్త్ర అధ్యాపకులు డి రవి , నాక్ కో




ఆర్డినేటర్ శ్రీదేవి , అధ్యాపకులు పాల్గొన్నారు.

## బాపట్ల మండలంలో జలజీవన్ మిషన్ పనులకు శంకుస్థాపన

పాల్గొన్న ఎమ్మెల్యే వేగేశన



**బాపట్ల జులై 11 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** బాపట్ల మండలంలోని పాతపాలెం వద్ద 10.22 కోట్ల వ్యయంతో 37 గ్రామాలకు శుద్ధమైన త్రాగు నీటి సరఫరా కోసం జలజీవన్ మిషన్ పథకం కింద మండల ప్యాకేజీ పనులకు బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు శంకుస్థాపన చేశారు. ఇంటింటికీ 55 ఎల్,పి,సి,డి మేరకు కుళాయి కనెక్షన్లు ఏర్పాటు చేయనున్న ఈ ప్రాజెక్టు ప్రజల సంక్షేమానికి నూతన మెరుగుదలగా ఎమ్మెల్యే పేర్కొన్నారు. అనంతరం మంచినీటి చెరువును పరిశీలించారు. కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ కావూరి శ్రీనివాసరెడ్డి, పట్టణ అధ్యక్షుడు గొలపల శ్రీనివాసరావు, మండల అధ్యక్షుడు ముక్కామల సాంబశివరావుతో పాటు పలువురు కూటమి నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

## అనుమతి లేని లారీలతో రహదారులు దెబ్బతింటున్న శంఖవరం

శాశ్వత పరిష్కారం వరకు పోరాటం:

మేకల కృష్ణ దీక్షకు సిద్ధం



**కాకినాడ, జూలై 11 (ప్రజా జ్యోతి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ )** ప్రత్తిపాడు నియోజకవర్గంలోని శంఖవరం గ్రామ రహదారి సమస్యపై సామాజిక సేవకర్త మేకల కృష్ణ తీవ్రంగా స్పందించారు. అనుమతి లేని భారీ లారీల రాకపోకాలతో గ్రామ రహదారులు ధ్వంసమవుతుండటంతో ప్రజలు నిత్యం భయాందోళనకు గురవుతున్నారు. రౌతులపూడి నుండి కత్తిపూడి వరకు శంఖవరం మీదుగా భారీ టిప్పర్లు అనుమతిలేకుండా దూసుకెళ్తుండటంతో రహదారి చిత్తవస్థకు చేరిందని మేకల కృష్ణ తెలిపారు. ప్రజల ప్రయాణానికి తీవ్ర ఇబ్బంది కలుగుతోందని, రాత్రివేళ లారీల శబ్దాలతో నిద్రలు భగ్నమవుతున్నాయని వాపోయారు. జూలై 21వ తేదీ ఉదయం 9 గంటలకు శంఖవరం సిబ్బందివీధి రామాలయం వద్ద రిలే నిరాహార దీక్ష చేపట్టనున్నట్లు ఆయన ప్రకటించారు. అవసరమైతే ఆమరణ నిరాహార దీక్షకైనా వెనుకాడబోనని హెచ్చరించారు. ఆర్టీఓ, ఎంవీఐ, రోడ్లు భవనాలు, పోలీసు శాఖలకు పలు రుసుములతో కూడిన ఫిర్యాదులు పంపినా స్పందనలేకపోవడం దురదృష్టకరమన్నారు. అధికారుల నిర్లక్ష్యం వల్లే ప్రజలు నరకం అనుభవిస్తున్నారని, ఇక నిశ్శబ్దంగా ఉండేది లేదని మేకల కృష్ణ స్పష్టం చేశారు.

## శివాలయం స్లాబ్ పనులు ప్రారంభించి అన్నదాన కార్యక్రమం లో పాల్గొన్న మామిడి శ్రీకాంత్..



**కొత్తూరు జూలై 11 ప్రజా జ్యోతి న్యూస్..** పాతపట్నం నియోజకవర్గం కొత్తూరు మండలం ఆర్.అండ్.ఆర్ కాలనీ(పాడలి)గూనబద్ర పంచాయితీ సర్పంచ్ పెద్దకోట సాదుబాబు,గ్రామప్రజల ఆహ్వాన మేరకు శివాలయం స్లాబ్ పనులు ప్రారంభించి అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న మామిడి శ్రీకాంత్ గోగుల వరప్రసాద్ నాయుడు బూరెల శ్రీనివాసరావు వైసిపి నాయకులు ప్రజలు పాల్గొన్నారు..

## బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు ఆధ్వర్యంలో ప్రజా దర్బార్

సమస్యలకు తక్షణ పరిష్కారాల దిశగా చర్యలు




**బాపట్ల జులై 11 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు క్యాంపు కార్యాలయంలో శుక్రవారం ప్రజల సమస్యల పరిష్కార వేదికగా ప్రజా దర్బార్ నిర్వహించారు. నియోజకవర్గం నుంచి వచ్చిన అనేక మంది ప్రజలు తమ వినతులు, పిర్యాదులను ఎమ్మెల్యే కి వివరించారు. ప్రతి ఒక్కరు వ్యక్తిగతంగా వినిపించిన సమస్యలపై స్పందించిన ఆయన, సంబంధిత శాఖల అధికారులతో తక్షణం ఫోన్లో మాట్లాడి, సమస్యలు త్వరగా పరిష్కారమయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.విద్యుత్, నీటి సరఫరా, రోడ్ల మరమ్మతులు, పింఛన్, గృహనిర్మాణం తదితర అంశాలపై వచ్చిన దరఖాస్తులను చొరవతో పరిశీలించారు. ప్రజలతో ప్రత్యక్షంగా మమేకమవుతూ సమస్యల పరిష్కారమే తన లక్ష్యమని ఎమ్మెల్యే తెలిపారు. ప్రజల విశ్వాసానికి తగిన విధంగా సేవలు అందించేందుకు ఎప్పుడూ అందుబాటులో ఉంటానని హామీ ఇచ్చారు. ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## వ్యాసరచన పోటీల్లో హిరమండలం విద్యార్థుల ప్రతిభ.



**హిరమండలం, జూలై 11 ప్రజా జ్యోతి న్యూస్..** ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భంగా జిల్లా స్థాయిలో నిర్వహించిన వ్యాసరచన పోటీలలో హిరమండలం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదువుతున్న భూమిక పండా ప్రథమ స్థానం లో నిలిచి నగదు పురస్కారాన్ని గెలుచుకుందని ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు కేశవరావు అన్నారు. శుక్రవారం ఈ మేరకు శ్రీకాకుళం జిల్లా విద్యాధికారి డాక్టర్ ఎస్.తిరుమల చైతన్య చే నగదు పురస్కారాన్ని అందుకుందని ఆయన అన్నారు అలాగే తమ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు జిల్లా స్థాయిలో వ్యాసరచన, డిబేట్ మరియు టాలెంట్ టెస్ట్ లలో బహుమతులు అందుకోవడం వెనుక ఉపాధ్యాయుల నాణ్యమైన బోధన మరియు కృషి ఉందని ఈ సందర్భంగా తెలియజేశారు. నగదు పురస్కారాన్ని అందుకున్న భూమికా పండా కు మండల విద్యాధికారి కే. రాంబాబు,స్కూల్ మేనేజ్మెంట్ కమిటీ చైర్మన్ ఎస్. కళ్యాణి, పాఠశాల ఇంచార్జ్ ఎ. వేణుగోపాలరావు, జోగారావు,రమేష్ మరియు ఇతర ఉపాధ్యాయులు భూమిక పండాకు అభినందనలు తెలియజేశారు.

# కనేకల్ మండలంలో డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలని విద్యాశాఖ డైరెక్టర్ కు పి.డి.ఎస్.యు వినతి




**గుంతకల్లు ప్రతినిధి జులై 11 (ప్రజా జ్యోతి):** అనంతపురం జిల్లాలోని కనేకల్లు మండలం లో డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలని శుక్రవారం విజయవాడలో కమిషనర్ కళాశాలల విద్యాశాఖ అధికారి డైరెక్టర్ డాక్టర్ నారాయణ భరత్ గుప్తా(ఐఏఎస్) కి పీ డీ ఎస్ యు ఆధ్వర్యంలో వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా పిడిఎస్ యు అనంతపురం జిల్లా ఉపాధ్యక్షులు మల్లెల ప్రసాద్ మాట్లాడుతూ గత ఏడు సంవత్సరాలుగా కనేకల్ నందు డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలని పి డి ఎస్ యు విద్యార్థి సంఘం పోరాటాలు చేస్తా ఉంది.ప్రభుత్వాలు మారినా డిగ్రీ కళాశాల మాత్రం ఏర్పాటు చేయకపోవడం విద్యార్థుల పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని అర్థం చేసుకోవాలి,కనేకల్లు మండల వ్యాప్తంగా 1000 కి మందికి పైగా విద్యార్థులు ప్రతి సంవత్సరం డిగ్రీ చదవాలంటే 30 కిలోమీటర్ల అవతలికి వెళ్లాల్సిన పరిస్థితి అనేకమంది విద్యార్థిని విద్యార్థులు పై చదువులు చదవలేక అర్థాంత రంగా మానేసి పనులకు వెళు న్నారు,దీనిపై గతంలో ఎమ్మెల్యేలకి,విద్యాధికారు లకు వినతి పత్రాలు ఇచ్చిన లాభం లేకుండా పోయింది. వేలాది మంది విద్యార్థులు చదువుకు దూరమైనారు.ఈ దుస్థితిని అర్థం చేసుకొని కనేకల్లు మండలంలో డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలని పి డి ఎస్ యు విద్యార్థి సంఘం డిమాండ్ చేస్తా ఉంది. లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఉద్య మాలు చేపడుతామని తెలియజేశారు. వినతి పత్రం ఇచ్చిన వారిలో పిడిఎస్ యు జిల్లా కోశాధికారి బందారు శంకర్.రాష్ట్ర నాయకులు రమణ ,పిడిఎస్యు నాయకులు తేజ,అస్లాం ఉన్నారు.

# బంధం కేవలం విధులకే కాదు మృతుడి కుటుంబానికి బ్యాచ్ మిత్రుల చొరవ



**బాపట్ల, జూలై 11 ( ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** ఉమ్మడి ప్రకాశం జిల్లా వేటపాలెంకు చెందిన 2009 బ్యాచ్ కానిస్టేబుల్ బిల్లా రమేష్ అకాల మరణం వృత్తి సహచరుల్లో తీవ్ర విషాదం నెలకొల్పింది. చిన్నతనంలోనే తల్లిని కోల్పోయిన రమేష్‌ను ఆయన అమ్మమ్మ దాసరి సుబ్బులు పెంచి పెద్ద చేశారు.రమేష్ మరణంతో ఆ కుటుంబం తీవ్ర ఆర్థిక, భావోద్వేగ నష్టాన్ని ఎదుర్కొంటోంది. ఈ క్లిష్ట సమయంలో రమేష్ మిత్రులు అయిన 2009 బ్యాచ్ సహచరులు తమ సానుభూతి చాటుతూ 1,58,500 లక్ష యాభై ఎనిమిది వేల రూపాయలు స్వచ్ఛందంగా సేకరించారు. జిల్లా ఎస్పీ తుషార్ దూడి ఐపీఎస్ ఆదేశాల మేరకు, చీరాల డీఎస్పీ మోయిన్ శు క్రవారం రమేష్ ఇంటికి వెళ్లి, ఆ మొత్తాన్ని ఆయన వృద్ధ అమ్మమ్మకు అందించారు. కుటుంబాన్ని పరామర్శించి, వారి బాధను పంచుకున్నారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, సహచరుల ఆపదలో తోడుగా నిలబడే భావన పోలీస్ శాఖకు ప్రత్యేకత. ఇది అందరికీ స్ఫూర్తిగా నిలవాలి అని తెలిపారు . ఉద్యోగానికి సంబంధించినంతవరకు మాత్రమే కాదు, మానవ సంబంధాలు సాగించాల్సిన అవసరం మనకుంది అని సూచించారు. రమేష్ సేవలను జ్ఞాపకంగా ఉంచుకుంటూ వారి కుటుంబానికి మద్దతుగా నిలవడం గొప్ప ఉదాహరణగా నిలుస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో 2009 బ్యాచ్‌కు చెందిన పలువురు కానిస్టేబుళ్లు పాల్గొన్నారు.

# నరసాపురం వైఎస్సార్సీపీ విస్తృత స్థాయి సమావేశం








**కాకినాడ జులై 11 ( ప్రజా జ్యోతి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ )** నరసాపురం నియోజకవర్గంలోని మొగల్తూరు మండలం ముత్యాలపల్లిలోని శ్రీ బండి ముత్యాలమ్మ గుడి వద్ద వైఎస్సార్సీపీ విస్తృతస్థాయి సమావేశం ఘనంగా నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా నరసాపురం పార్లమెంటరీ పరిశీలకులు ముదునూరి మురళీకృష్ణం రాజు పాల్గొనగా, జిల్లా పార్టీ అధ్యక్షులు మరియు ఇంచార్జి ముదునూరి ప్రసాద్ అధ్యక్షత వహించారు. బాబు ష్యూరిటీ మోసం గ్యారంటీ అంటూ ప్రభుత్వాన్ని తీవ్రంగా విమర్శించారు. ఈ కార్యక్రమంలో పార్లమెంట్ సమన్వయకర్త గూడూరి ఉమాబాల, మున్సిపల్ చైర్మన్ బర్రి వెంకటరాయణ, ఏపీఎంబీసీ మాజీ చైర్మన్ పెంద్ర వీరన్న, జిల్లా, మండల, నియోజకవర్గ స్థాయి వైఎస్సార్సీపీ నేతలు, అనుబంధ విభాగాల అధ్యక్షులు, ప్రజాప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పరిమితికి మించి విద్యార్థులను ఎక్కిస్తే చర్యలు

ఎస్సై జి.సతీష్ కుమార్




**కాకినాడ జులై 11 ప్రజా జ్యోతి జిల్లా స్టాఫ్ రిపోర్టర్** కిర్లంపూడి,ఆటోవాలాలు పరిమితికి మించి విద్యార్థులను ఎక్కిస్తే కఠిన చర్యలు తప్పవని కిర్లంపూడి ఎస్సై జి. సతీష్ కుమార్ హెచ్చరించారు. .శుక్రవారం కిర్లంపూడి మండలం జగపతినగరంలో ఉన్న ప్రగతి స్కూల్లో ఆటో నడిపే ఆటో డ్రైవర్లకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతిఒక్కరు యూనిఫాం,డ్రైవింగ్ లైసెన్సు కలిగి ఉండడంతో పాటు వాహన పత్రాలు అందుబాటులో ఉంచుకోవాలన్నారు. విద్యార్థులని ఆటోలో డ్రైవర్ పక్కన,చెక్కలపై, వెనుక వైపు కూర్చోబెట్టరాదన్నారు. విద్యార్థులను చేరవేసే ఆటోలు తగు జాగ్రత్తలు పాటించాలన్నారు. నిబంధనలు పాటించని డ్రైవర్లపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటామన్నారు .ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# గ్రామ స్వరాజ్యం ప్రభుత్వ ధ్యేయం

:వైస్ ఎంపీపీ లోతుగడ్డ తులసీ వరప్రసాదరావు ..





**కొత్తూరు జూలై 11 ప్రజా జ్యోతి న్యూస్..** కొత్తూరు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో 2022-23 సంవత్సర కాలానికి గాను పంచాయతీల పురోగతి సూచిక 2.0 ఏ విధముగా ఉన్నది,అలాగే ఒక పంచాయతీ అభివృద్ధికి కావలసిన సామాజిక, ఆర్థిక,సాంఘిక అంశాలు పరిగణనలోకి తీసుకుని పంచాయతిని అభివృద్ధి చేయడం, అలాగే 9 రకాల సుస్థిర అభివృద్ధి లక్ష్యాల లోని డేటా పాయింట్స్ను కూడా ఉపయోగించుకుని అన్నీ పంచాయతీలు కూడా అభివృద్ధి పథంలో ఉండాలని ఈ సమావేశం లో ట్రైనింగ్ ఇచ్చారు.ఈ సమావేశానికి మండల వైస్ ఎంపీపీ లోతుగడ్డ తులసీ వరప్రసాద రావు పాల్గొని మండలంలో ఉన్న ప్రతీ గ్రామ పంచాయతీ స్వరాజ్యం తీసుకురావడానికి కూటమి ప్రభుత్వం సీఎం చంద్రబాబు నూతన మేలుకవాలు సూచించారు. వీటి పై సచివాలయంలో ఉన్న ప్రతీ ఒక్కరూ మీ పనివిధనాలు మెరుగు పర్చుకొని గ్రామ అభివృద్ధి తమ సేవలు ప్రజలకు తెలపాలి వారి అవునూత్యానికి ప్రగతి బాట వేయాలి అని తెలిపారు.ఈ సమావేశంలో ఎంపిడిఓ,పరిపాలన అధికారి,మండల స్థాయి అధికారులు మరియు అన్నీ సచివాలయముల పంచాయతీ కార్యదర్శులు ,డిజిటల్ సహాయకులు, ఇంజనీరింగు సహాయకులు, మల్టీ పర్పస్ హెల్త్ అసిస్టెంట్ ఫీమేల్ ఏ.ఎన్.ఎంలు హాజరు అయ్యారు..

## సుస్థిర అభివృద్ధి లక్ష్యాల సాధనకు కృషి చేయాలి

ఎంపిడిఓ ఎం మన్మథ రావు





**పొందూరు ,ప్రజా జ్యోతి న్యూస్ :** గ్రామాల్లో సుస్థిర అభివృద్ధి లక్ష్యాల సాధనకు ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని ఎంపిడిఓ ఎం మన్మథ రావు అన్నారు. పొందూరు మండల కేంద్రంలో స్థానిక ఎంపిడిఓ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులు , ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, డిజిటల్ అసిస్టెంట్లకు , ఏ.ఎన్.ఎం లకు శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధికి సమన్వయంతో ప్రణాళికలు రూపొందించి ,అమలు చేయడంలో చురుగ్గా పనిచేయాలని కోరారు. సుస్థిర అభివృద్ధి లక్ష్యాల గురించి ప్రజలకు అవగాహన కల్పించి ,ప్రజలను లక్ష్యాలను సాధించేందుకు భాగస్వామ్యులు చేయాలన్నారు. పేదరిక నిర్మూలన , ఆకలి చావులను తగ్గించడం ,నాణ్యమైన విద్య , మంచి ఆరోగ్యం , పరిశుభ్రమైన నీరు , పరిసరాలు , లింగ్ అసమానత్వం , ఉపాధి , ఆర్థిక అభివృద్ధి , పరిశ్రమలు స్థాపన తదితర అంశాలపై పూర్తి స్థాయిలో శిక్షణ అందించడం జరిగిందన్నారు. ఉపాధి పనులను కల్పించడం ద్వారా గ్రామాల్లో వలసల సంఖ్య తగ్గుముఖం పడుతుందన్నారు. ప్రతీ ఒక్కరూ సుస్థిర అభివృద్ధి స్థానికీకరణ లక్ష్యాలను సాధించే దిశగా చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపిడిఓ పొందూరు సింహాచలం , వ్యవసాయ శాఖ అధికారి శ్రీనివాస్ బాబు,పంచాయతీ ఈ. ఓ కింతలి మోహన్ బాబు, తాడివలస , కింతలి పి.హెచ్.సి డాక్టర్లు నవీన్ కుమార్ , డాక్టర్ అనూష ,డాక్టర్ శివ శంకర్, ఎం.ఈ. ఓ పట్నాన రాజారావు ,అచ్చిపోవలస సెక్రటరీ గౌరీ సంతోష్ బాబు , ఆర్. డబల్యు.ఎస్ జే.ఈ , ఏపి.ఎం గురుగుబెల్లి శ్యామల రావు ,తదితరులు పాల్గొన్నారు

## పి.హెచ్.సి లో అందుబాటులోకి యాంటి రాబీస్ వాక్సిన్




**పొందూరు ,ప్రజా జ్యోతి న్యూస్ :** పొందూరు మండలం స్థానిక సి.హెచ్.సి, తాడివలస, కింతలి పి.హెచ్.సి లలో యాంటి రాబీస్ వాక్సిన్ అందుబాటు లో ఉందని తాడివలస పి.హెచ్.సి డాక్టర్ నవీన్ కుమార్ తెలిపారు. యాంటీ రాబీస్ వాక్సిన్ అనేది రాబీస్ వ్యాధి బారిన పడకుండా నిరోధించడానికి ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. రాబీస్ అనేది అత్యంత ప్రాణాంతకరమైన వ్యాధి అని ,ఇది కుక్కలు , పిల్లులు ,గబ్బిలాలు ఇతర జంతువుల నుండి మనుషులకు సోకుతుందన్నారు. రాబీస్ సోకిన జంతువు కరవడం లేదా గీరడం ద్వారా ఈ వ్యాధి సోకవచ్చునని తెలిపారు. ఈ వ్యాధి బారిన పడిన వారు లేదా వ్యాధి సోకే ప్రమాదం ఉన్నవారు నిర్లక్ష్యం చేయకుండా తమకు అందుబాటు లో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లి వాక్సిన్ వేయించుకోవాలని ప్రజలకు సూచించారు.

## మొక్కలు నాటి పర్యావరణ కాలుష్యాన్ని రూపుమాపుదాం.



**కలసపాడు ప్రజా జ్యోతి( జులై 11)** కలసపాడు మండలంలో ప్రతి ఒక్కరు మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు ఎంతో ఉపయోగపడాలని, సెయింట్ ఆంటోనీ ఇంగ్లీష్ మీడియం ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు చిత్రా, ప్రభావతి తెలిపారు. శుక్రవారం పాఠశాలలో డ్రై డే సందర్భంగా విద్యార్థిని విద్యార్థుల కు పరిసరాల పరిశుభ్రత పై అవగాహన కల్పించారు. అలాగే చెట్ల పెంపకం వల్ల కలిగే ఉపయోగాలు గురించి తెలియజేశారు. అనంతరం విద్యార్థుల తల్లిదండ్రులకు మొక్కలను పంపిణీ చేశారు. ఈ మొక్కలు ఇళ్ల ముందు పెరటిలోనూ, ఖాళీ స్థలాల్లో పెంచి, వాతావరణ కాలుష్యాన్ని నివారించాలని ఆమె చెప్పారు.

## ఆత్మహత్య ప్రయత్నం చేసుకోవాలనుకున్న వ్యక్తిని కాపాడిన పామిడి సీఐ యుగంధర్



**ప్రజా జ్యోతి జిల్లా బ్యూరో సుబ్బు** ఈరోజు 11 వ తారీఖుమధ్యాహ్నం 1 గంటలకు కుటుంబ కలహాల వలన ఆత్మహత్య చేసుకోవాలని పామిడి రైల్వే స్టేషన్ దగ్గర రైలు పట్టాల పక్కన ఉన్న రమేష్ నాయుడు గురించి అనంతపూర్ టౌన్ పోలీస్ వారి సమాచారం ఇవ్వడం తో పామిడి సీఐ యుగంధర్ అదేశాలు మేరకు పోలీస్ స్టేషన్ సిబ్బంది అయిన రవీంద్ర, ఘన మద్దయ్య లు తక్షణమే స్పందించి సంఘటన స్థలానికి వెళ్లి ఆత్మహత్య కి ప్రయత్నించిన వ్యక్తిని అదుపులోకి తీసుకొని కౌన్సిలింగ్ నిర్వహించి వారి కుటుంబ సభ్యులకు అప్పగించడం జరిగింది

## డెంగ్యూతో మహిళ మృతి



**ప్రజా జ్యోతి జిల్లా బ్యూరో సుబ్బు** డెంగ్యూ జ్వరంతో ఓ మహిళ మృతి చెందిన సంఘటన గార్లదిన్నె మండలంలోని కల్లూరు గ్రామంలో చోటుచేసుకుంది. ఇందుకు సంబంధించి స్థానికులు తెలిపిన వివరాలివి. బుక్కరాయసముద్రం మండలం పి కొత్తపల్లి గ్రామానికి చెందిన షేక్ చాందిని ని ఒకటిన్నర సంవత్సరము క్రితం కల్లూరు గ్రామానికి చెందిన షేక్ సాదిక్ తో వివాహమై రెండు నెలల పాప కూడా ఉన్నది.ఈ నెల ఆరో తేదీన ఆమెకు జ్వరం రావడంతో పామిడి ప్రభుత్వాసుపత్రిలో చూపించగా డెంగ్యూ జ్వరం అని తెలడంతో అనంతపురంలోని సవేరా ప్రైవేటు ఆస్పత్రిలో చేర్పించారు. అనంతరం మరి ఒకసారి పరీక్ష నిర్వహించారు. డెంగ్యూగా నిర్ధారణ కావడంతో అక్కడే రెండు రోజులపాటు చికిత్సలు అందించారు. అప్పటికీ జ్వరం తగ్గకపోగా అక్కడ చికిత్స పొందుతూ శుక్రవారం మధ్యాహ్నం మృతి చెందినట్టు వైద్యులు తెలిపారు. ఈమెకు భర్త, రెండు నెలల కుమారుడు ఉన్నారు. మృతురాలు భర్త సాదిక్ కూలి పనిచేస్తూ కుటుంబాన్ని నెట్టుకొస్తున్నారు. భార్య మరణంతో కన్నీరుమున్నీరుగా విలపిస్తూ తన రెండు నెలల కుమారుడుకు తల్లి లేని లోటు ఎవరు తీరుస్తారని ఆవేదన చెందాడు.

# విద్యార్థులు ప్రాథమిక దశ నుండే పాఠశాలలో మంచి క్రమశిక్షణ అలవర్చుకొని గొప్ప ప్రయోజకులు కావాలి:

కంప్యూటర్ శిక్షణ డైరెక్టర్ జయన్న

**గుంతకల్లు జూలై 11 (ప్రజా జ్యోతి):** గురువారం మెగా పేరెంట్స్ టీచర్ మీటింగ్ 2.0 కు రజాపురం అంబేద్కర్ గురుకుల పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. అంబేద్కర్ గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ నాగజ్యోతి ఆహ్వానం మేరకు గుంతకల్లు పట్టణంలో యువశక్తి కంప్యూటర్ శిక్షణ సంస్థ డైరెక్టర్ టి.జయన్న మరియు ఏఎస్ఐ మాణిక్యం ముఖ్య అతిథులు గా హాజరయ్యారు.పాఠశాల విద్యార్థులు మరియు సిబ్బంది జయన్న కు, ఏ ఎస్ ఐ మాణిక్యం కు ఘన స్వాగతం పలికారు.అనంతరం విద్యార్థు లను ఉద్దేశించి జయన్న మాట్లాడుతూ విద్యార్థులు ప్రాథమిక దశ నుండి పాఠశాలలో మంచి క్రమశిక్షణ మరియు నైతిక విలువలతో కూడిన చదువు చదువుకొని గొప్ప ప్రయోజకు లు కావాలని,మిమ్మల్ని కన్నవారికి, ఉన్న ఊరికి,ఉపాధ్యాయు లుకు ,పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని తెలిపారు. ఉన్న స్థాయి నుంచి ఉన్నత స్థాయికి చేరుకోవడానికి నిరంతర శ్రమ పట్టుదల కృషి అవసరమని తెలిపారు. మారుతున్న టెక్నాలజీ పరంగా ప్రతీ ఒక్కరూ సాంకేతిక పరిజ్ఞానాన్ని అలవరుచుకొని నూతన నైపుణ్యాలను పెంపొం దించుకోవడానికి నిరంతరం ప్రయత్నిస్తూ ఉండాలని చెప్పా రు.అదేవిధంగా కురుగుంట గురుకుల పాఠశాల కు కూడా మెగా ఫేరెంట్స్ టీచర్స్ మీటింగు కు జయన్న హాజరై విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. అనంతరం ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ప్రభుత్వం విద్య కు మంచి ప్రాధాన్యత ఇస్తూ విద్యార్థుల సమగ్ర అభివృద్ధి కి నిరంతరం కృషి చేస్తూనే ఉంది దీనిని ఉపయోగించుకుని ముందుకు వెళ్ళాలని తెలిపారు. ఏఎస్ఐ మాణిక్యం మాట్లాడుతూ చిన్నప్పటి నుంచి డ్రగ్స్,మత్తు పదార్థాలు కు దూరంగా చెడు అలవాట్లు వ్యసనాలకు బానిస కాకుండా ఉన్నత స్థాయికి చేరుకోవడానికి నిరంతర కృషి చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం తల్లిదండ్రులు కు విద్యార్థుల చేత పాదాభివంద నం చేయించారు.ఈ కార్యక్రమం ఏర్పాట్లను పాఠశాల కమిటీ చైర్మన్ వరలక్ష్మి ఆదినారాయణ ,వైస్ చైర్మన్ పులికొండ దగ్గర ఉండి పర్యవేక్షించారు.ఈ కార్యక్రమం లో అధ్యాపకులు ,బోధనేతర సిబ్బంది ,విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



# రంకిణి గ్రామంలో సుపరిపాలనలో తొలి అడుగు ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే ఎంజీఆర్..





**పాతపట్నం జూలై 11 ప్రజా జ్యోతి న్యూస్..** ?? ఉచిత గ్యాస్ సిలిండర్ తో మహిళలు వంటింటి కష్టాలు తొలగిపోయాయి శాసనసభ్యులు మామిడి గోవిందరావు ..??ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పెంపుతో వృద్ధులు వితంతువులు దివ్యాంగులకు ఆర్థిక భరోసా దొరికిందని కొనియాడిన ఎమ్మెల్యే .. సుపరిపాలనలో తొలి అడుగు పేరుతో ప్రజల్లోకి వెళ్లి ప్రజా సమస్యలు తెలుసుకుని వాటిని తక్షణమే తొలగించేలా ముందుకు వెళుతున్నామని ఇది మంచి ప్రభుత్వం అనిపించేలా పనిచేస్తున్నామని ఎమ్మెల్యే ఎంజీఆర్ హామీ ఇచ్చారు... పాతపట్నం నియోజకవర్గం పాతపట్నం మండలం రంకిణి గ్రామంలో సుపరిపాలనలో తొలి అడుగు ఇంటింటికి తెలుగుదేశం డోర్ టు డోర్ కార్యక్రమం లో పాల్గొన్న నియోజకవర్గ శాసనసభ్యులు మామిడి గోవిందరావు ఈ సందర్భంగా కూటమి ప్రభుత్వం ఏడాదికాలంలో చేపట్టిన ప్రజా సంక్షేమ పథకాలు అభివృద్ధి పనుల గురించి ఇంటింటికి వెళ్లి కరపత్రాలు పంపిణీ చేసి వివరిస్తూ గ్రామస్తులతో కలిసి కార్యక్రమంలో పాల్గొని ప్రజల నుంచి నేరుగా ఒక సమస్యలపై అర్జీలను స్వీకరించారు. గత వైసీపీ ప్రభుత్వంలో ప్రజల హక్కులను కాలరాశారు జగన్ ప్రభుత్వంలో పేదలకు అన్యాయం జరిగింది జగన్ నియంత్రత్వంతో రాష్ట్రం అభివృద్ధిలో అధోగతి పాలయ్యింది అస్తవ్యస్తమైన ఆర్థిక వ్యవస్థను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చక్కదిద్దుతూనే పేదలకు సంక్షేమ పథకాలు అందజేస్తున్నారు. తల్లికి వందనంతో తల్లులు సంతోషంగా ఉన్నారు దీపం పథకం కింద ఉచిత గ్యాస్ సిలిండర్తో మహిళలు వంటింటి కష్టాలు తొలగిపోయాయి. అలాగే ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పెంపుతో వృద్ధులు వితంతులు దివ్యాంగులకు ఆర్థిక భరోసా దొరికిందని ఆనందంగా ఉన్నారు. అలాగే ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎన్నికల సమయంలో తాము గడపగడపకు తిరుగుతున్నప్పుడు ప్రజల నుండి లభించిన ఆదరణ నేడు సంవత్సరం తర్వాత తిరిగి అపూర్వ ఆదరణ తమకు లభిస్తుందని ఎన్నికల సమయంలో తాము ఇచ్చిన హామీలు నేడు వాటిని నెరవేర్చి తిరిగి గ్రామాల్లో పర్యటిస్తున్న తమకు ప్రజలు భ్రమరాదం పడుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్డీఏ కూటమి నాయకులు, మండల క్లస్టర్ యూనిట్ బూత్ ఇంచార్జ్ లు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి.


ప్రోగ్రాం ఆఫీసర్ మాధవి




**కంచికచర్ల, జూలై 11, (ప్రజాజ్యోతి)** ప్రపంచ జనాభా దినోత్సవం, డెంగ్యూ వ్యతిరేక మాసోత్సవం సందర్భంగా కంచికచర్లలో శుక్రవారం అవగాహన ర్యాలీ జరిగింది. రాష్ట్రీయ బాలల స్వస్థ కార్యక్రమం ప్రోగ్రాం ఆఫీసర్ మాధవి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాధవి మాట్లాడుతూ వర్షాకాలంలో వచ్చే అంటువ్యాధులు డెంగ్యూ మలేరియా వంటి వాటిపై ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని కోరారు. దోమలు వృద్ధి చెందకుండా ఇంటి పరిసరాల్లో నీరు నిలవకుండా జాగ్రత్తలు వహించాలన్నారు. వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు బారిన పడకుండా ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని కోరారు. వైద్య ఆరోగ్య సిబ్బంది తరచు ప్రజలకు తగు సూచనలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ నరసింహారావు, ఎంపీడీవో బి ఎం లక్ష్మీ కుమారి,కంచికచర్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు డాక్టర్ మధురిమ, హెల్త్ సూపర్వైజర్ జీవి రాఘవేంద్ర రావు, యూనిట్ ఆఫీసర్ ఎం. శ్రీనివాస్ రావు, పంచాయతీ కార్యదర్శి సుబ్రహ్మణ్యం, హెల్త్ విజిటర్ బి. సౌరీలమ్మ, పీహెచ్సీ సిబ్బంది పాల్గొన్నారు.

# వికాసం వైపు ఏపీ అడుగులు..

కూటమి డబల్ ఇంజన్ సర్కార్.



**పోడూరు / ఆచంట, జులై 11,ప్రజాజ్యోతి న్యూస్ (రిపోర్టర్ కేకే ఆర్ వెంకట్ ).** వికాసం వైపు ఆంధ్రప్రదేశ్ అడుగులు వేస్తుందని మాజీ మంత్రి ఆచంట ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ తనయుడు వెంకట్ సురేష్ అన్నారు. శుక్రవారం ఆచంట మండలం కొడమంచిలి గ్రామంలో సుపరిపాలనకు తొలి అడుగు గడపగడపకు ఏడాది పాలనపై కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కేంద్రంలో డబల్ ఇంజన్ సర్కార్ వికాసం వైపు అడుగులు వేస్తుందని అన్నారు. అమరావతి రాజధాని నిర్మాణం భూసేకరణ కార్యక్రమం జరుగుతుందని చెప్పారు. రైతులకు పెట్టుబడి అందించేందుకు అన్నదాత సుఖీభవ సొమ్ము బ్యాంకులో జమ చేసేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. అభివృద్ధి సంక్షేమం రెండు కళ్ళుగా ముఖ్యమంత్రి చంద్రబాబు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పనిచేస్తున్నారని చెప్పారు. ప్రజలు కూటమి ప్రభుత్వాన్ని మంచి ప్రభుత్వంగా చెబుతున్నారని కితాబ్ ఇచ్చారు. విద్యుత్ వినియోగం పెరిగిన నేపథ్యంలో పీఎం ఘర్ కింద సోలార్ ప్లాంట్లు ఏర్పాటు చేసేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు కృషి చేస్తున్నారని అన్నారు. ఎస్సీలకు రెండు కిలో వాట్ సోలార్ సిస్టం ఉచితంగా ఇస్తుందని, బీసీలకు రాయితీతో కూడిన సోలార్ సిస్టం ఏర్పాటు చేస్తుందన్నారు. అలాగే భవిష్యత్ తరాలకు అందరికీ విజయంనించాలని ఉద్దేశంతో విద్యలో నూతన మార్పులు చేపట్టారని చెప్పారు మహిళలకు ఆగస్టు 15 నుండి ఉచిత బస్ సర్వీసును ప్రభుత్వాన్ని ఇస్తుందని మహిళలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ ఉప్పలపాటి సురేష్ బాబు, మన్నే సత్యనారాయణ బాబు , మాజీ మండలం అధ్యక్షులు కేతా మీరయ్య, , గ్రామ టీడీపీ అధ్యక్షులు చిలుకూరి శ్రీనివాస్, చిలుకూరి పట్టాభి,బాలం వెంకట రమణ, రామకృష్ణ , వార్డుమెంబర్లు, పలువురు టీడీపీ నాయుకులు పాల్గొన్నారు.

## పద్మశ్రీ మందకృష్ణ మాదిగను కలిసిన గుంతకల్లు మండలం ఎమ్మార్పీఎస్ నాయకులు



**గుంతకల్లు జులై 11 (ప్రజా జ్యోతి):** మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి (ఎమ్మార్పీ ఎస్) వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ అవార్డు గ్రహీత మన్యశ్రీ మందకృష్ణ మాదిగను శనివారం హైదరాబాదులోని మంద కృష్ణ మాదిగ స్వగృహం నందు గుంతకల్లు మండలం ఎమ్మార్పీఎస్ నూతన మండల అధ్యక్షులు రాజు మాదిగ మరియు ఎంఎస్పి మండల అధ్యక్షులు ఎం.బాల ఆంజనేయులు మాదిగ, మండల ప్రచార కార్యదర్శి డి. మంజునాథ్ మాదిగ,కసాపురం గ్రామ అధ్యక్షులు బి.మోహన్ మాదిగ,కసాపురం గ్రామ ఉపాధ్యక్షులు రమేష్ మాదిగ మంద కృష్ణను మర్యాదపూ ర్వకంగా కలవడం జరిగింది.

## ఏరియా హాస్పిటల్ నందు ప్రపంచ జనాభా దినోత్సవం




**గుంతకల్లు జులై 11 (ప్రజాజ్యోతి):** గుంతకల్లు పట్టణంలోని పిపి యూనిట్ ఏరియా హాస్పిటల్ నందు ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భంగా డాక్టర్ అరుణ, డాక్టర్ హరిత, డాక్టర్ సజీవ్, సూపర్డెంట్ అజేంద్ర రావు ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహిం చారు.ఈ కార్యక్రమంలో భాగముగా అమ్మాయి వివాహ వయసు 18 సంవత్సరములు, అబ్బాయి వివాహ వయస్సు 21 సంవత్సరలు,బిడ్డకు బిడ్డ కు ఎడమ పాటించాలి,అందు కుగాను లూపు మాల ఎన్ వంటివి వాడుకోవాలి అని తెలియజేశారు.కుటుంబ నియంత్రణలో మగవారి పాత్ర ముఖ్యం అని తెలియజేశారు. కుటుంబ నియంత్రణ పాటిస్తే కుటుంబ ఆరోగ్యంగా ఉంటుం దని తెలిపారు.ఈ కార్యక్రమం లో డాక్టర్లు,సూపర్వైజర్లు, హెల్త్ అసిస్టెంట్లు,ఏఎన్ఎమ్స్, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.ద

## ఎగువశోభ సచివాలయనిర్మాణంపూర్తి చేయాలని జిల్లా యూత్ కాంగ్రెస్ కార్యదర్శి శాంతి రావువిజ్ఞప్తి.



**అనంతగిరి మండలం. జూలై 11. ప్రజా జ్యోతి న్యూస్. రిపోర్టర్ శంకర్.** అల్లూరిజిల్లా అనంతగిరి మండలం. ఎగోవశోభ పంచాయతీ కేంద్రంలో 50. లక్షల రూపాయలతో నిర్మాణం చేపడుతున్న గ్రామ సచివాలయ నిర్మాణం త్వరగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులను జిల్లా యూత్ కాంగ్రెస్ కార్యదర్శి పాంగి శాంతి రావు ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు. సంవత్సరకాలంగడుస్తున్నాసచివాలయ నిర్మాణం పూర్తికాకపోవడంవల్ల ఉద్యోగ సిబ్బంది పంచాయతీ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని .సచివాలయం పూర్తి చేసి ఉంటే ప్రజలకుఎంతో మేలు కలుగునని వివిధ పత్రాలమంజూరుపనులు చేయలేక సిబ్బంది ఇబ్బంది పడుతున్నారని నాయకుడు అన్నారు. అధికారులు స్పందించి సచివాలయ నిర్మాణం పూర్తి జరిగేటట్లు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

## లోతుగెడ్డ తులసీ వర ప్రసాద్ రావు ఆధ్వర్యంలో సిసి రోడ్లు నిర్మాణం..



**కొత్తూరు జూలై 11 ప్రజా జ్యోతి న్యూస్** కొత్తూరు మండలం కర్లెమ్మ పంచాయతీ లో ఎన్.ఎన్ కాలనీలో తులసీ వర ప్రసాద్ రావు ఆధ్వర్యంలో సిసి రోడ్ల నిర్మాణం శరవేగంగా జరుగుతుంది. నాలుగు లక్షల రూపాయలు మండల గ్రాంట్ నేతాజీ నగర్ కాలనీ సిసి రోడ్లను లోతుగెడ్డ తులసీ వర ప్రసాదరావు దగ్గరుండి పర్యవేక్షిస్తున్నారు ఆయనతోపాటు ఈ కార్యక్రమంలో లోతుగెడ్డ భగవాన్ నాయుడు, బోర శ్రీరాములు,పడాల వెంకట క్రిష్ణ, ఎద్దు శ్రీను మొదలగు వారు పాల్గోన్నారు

## పాఠశాలల అభివృద్ధిలో తల్లిదండ్రుల పాత్ర కీలకం.

పోడూరు కల్నల్ డి ఎస్ రాజు జిల్లా పరిషత్ పాఠశాలలో మెగా పేరెంట్స్, టీచర్స్ డే వేడుకలు.

పేరెంట్స్ కు, విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేసిన తహసీల్దార్ సయ్యద్ మౌలానా ఫాజిల్.




**పోడూరు, జులై 11,ప్రజాజ్యోతి న్యూస్(రిపోర్టర్ కేకే ఆర్ వెంకట్ ).** పాఠశాలల అభివృద్ధిలో తల్లితండ్రుల పాత్ర కీలకమైనదని తహసీల్దార్ సయ్యద్ మౌలానా ఫాజిల్ అన్నారు. పశ్చిమగోదావరి జిల్లా పోడూరు మండలం జిల్లా పరిషత్ పాఠశాలలో గురువారం రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలను అనుసరించి మెగా పేరెంట్స్- టీచర్స్ మీటింగ్ ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా అయన మాట్లాడారు. విద్యార్థినీ విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, అధికారులు, ఉపాధ్యాయులు, పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతంగా చేశారు. స్పెషల్ ఆఫీసర్ గ్రౌండ్ వాటర్ డి డి శ్రీ గంగాధర్, పోడూరు ఎంపీడీవో మంగా కుమారి ,పోడూరు సర్పంచ్, మాజీ సర్పంచ్ లు,విద్యా కమిటీ చైర్మన్, హెడ్మాస్టర్ సత్యనారాయణ రాజు మొదలగు వారు పాల్గొని ఉన్నారు. ఆటల పోటీలు నిర్వహించి విద్యార్థులకు, తల్లిదండ్రులకు బహుమతి ప్రధానం చేసి ఉన్నారు. మరియు విద్యార్థులకు మొక్కల పంపిణీ కార్యక్రమం చేసి ఉన్నారు.

Printed and Published by V. Srinivas Reddy on behalf of M/s Sai Krishna Publications, Owned by M/s Sai Krishna Publications Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at Plot No. 3, Flat No.13, Surya Saroj Apartments, HUDA Complex, Saroornagar Ranga Reddy District.(Hyd) - 500 035, Telangana. Editor : V. SRINIVAS REDDY, cell:9440231967 RNI No. APTEL/2010/36516, prajajyothiadilabad@gmail.com